సంపుటి : 10
సంచిక : 34
శనివారం
31 అక్టోబర్ 2026
పేజీలు : 12
వెల : 2/-

E-PAPER

విశ్వంవాయిస్

10 YEARS CELEBRATING

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE



Contact For Ads:
7579339999

తుపాను బాధితుల కష్టం తెలుసు..

ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం



- పశ్చిమగోదావరి జిల్లాలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- తుపాను బాధితులను ఆదుకుంటామని, పంటల బీమాతో ధీమా కల్పిస్తామని హామీ
- 15 వేల విద్యుత్ స్తంభాలు కూలాయని, సరఫరా పునరుద్ధరణకు చర్యలు
- తుపాను నష్టం ప్రాథమికంగా రూ.4,600 కోట్లుగా అంచనా
- బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ
- అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధుల విడుదల

మొగల్తూరు, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : 'అర్నట్' తుపాను సృష్టించిన బీభత్సం వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, బాధితులకు పూర్తి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. నీట మునిగిన పంటలతో కన్నీరు పెడుతున్న రైతులు, తీవ్ర నష్టాలను ఎదుర్కొన్న కొబ్బరి రైతులు, జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ, పునరావాస కార్యక్రమాలను యుద్ధప్రాతిపదికన చేపట్టి, వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొల్పాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, బాధితుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు చేపట్టిన పర్యటనలో భాగంగా, రెండో రోజైన శుక్రవారం ఆయన పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు.

పంటల బీమాతోనే రైతుకు ధీమా

నరసాపురం మండలం కొత్త నవరసపురంలో నీట మునిగిన వరి పంట పొలాలను ముఖ్యమంత్రి పరిశీలించారు. అక్కడి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టంపై ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం నష్టాన్ని అంచనా వేసి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రైతు తప్పనిసరిగా పంటల బీమా చేయించుకోవాలని సూచించారు. "ప్రకృతి వైపరీత్యాలు మన చేతుల్లో లేవు. కానీ, నష్టం జరిగినప్పుడు బీమా ఉంటే రైతుకు ఆర్థికంగా భరోసా ఉంటుంది. ఇ-పంట విధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం అందించే ఇన్‌పుట్ సబ్సిడీకి మిగతా .. 2పే..

అర్నబ్ తుపాను నష్టం అంచనాకు

ఏపీకి కేంద్ర బృందం

- శని, ఆదివారాల్లో ప్రభావిత జిల్లాల్లో అధికారుల పర్యటన
- సోమవారం నుంచి కరవు పరిస్థితులపై మరో బృందం అధ్యయనం
- రెండు బృందాలుగా విడిపోయి క్షేత్రస్థాయిలో పరిశీలన
- ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం కానున్న అధికారులు



అమరావతి, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : అర్నట్ తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన నష్టాన్ని అంచనా వేసేందుకు, అదే సమయంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నెలకొన్న కరవు పరిస్థితులను పరిశీలించేందుకు రెండు వేర్వేరు కేంద్ర బృందాలు రాష్ట్రానికి రానున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వ్రభర్ జైన్ శుక్రవారం వెల్లడించారు. కేంద్ర హోంశాఖ జాయింట్ సెక్రటరీ చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం మిగతా .. 2పే..

నవంబరు 14 వరకు


సౌదీకి ఎయిరిండియా విమానాలు రద్దు

అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : సౌదీ అరేబియాలోని ఎయిర్‌పోర్టులు సహా మౌలిక సదుపాయాలే లక్ష్యంగా దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో సౌదీలోని పలు నగరాలకు విమాన సర్వీసులను రద్దు చేసిన ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్.. నవంబర్ 14 వరకు వీటిని పొడిగిస్తున్నట్లు ప్రకటించాయి. జెద్దా, రియాద్, దమ్మామ్ ఎయిర్‌పోర్టులకు రాకపోకలు సాగించే సర్వీసులపై ఈ ప్రభావం ఉంటుందని మిగతా .. 2పే..

సీఎం పర్యవేక్షణతో

పెను నష్టం తప్పింది

మంత్రి అచ్చెన్నాయుడు



అమలాపురం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : అర్నట్ తుపాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను చక్కదిద్దే పనులను ప్రభుత్వం ముమ్మరం చేసింది. మున్సిపాలిటీల పరిధిలో ఈ రాత్రిలోగా 100 శాతం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, కోనసీమ జిల్లా ఇన్‌చార్జి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. అమలాపురంలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంలో మిగతా .. 2పే..

రూ.65 వేల లంచం తీసుకుంటూ

పట్టుబడిన అగ్నిమాపక అధికారి

ఐదు బాణాసంచా దుకాణాలకు అనుమతులు, తనిఖీల కోసం రూ.75 వేలు డిమాండ్.. ఏసీబీ వలలో అధికారి





రాజమహేంద్రవరం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : ఐదు బాణాసంచా దుకాణాలకు అగ్నిమాపక అనుమతులు జారీ చేయడంతోపాటు తనిఖీల కోసం రూ.65 వేల లంచం తీసుకుంటూ రాజమహేంద్రవరం సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పి.శ్రీనివాస్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుంది. అవినీతి నిరోధక శాఖ అధికారుల వివరాల ప్రకారం.. ఫిర్యాదుదారుడు ఐదు బాణాసంచా దుకాణాలను నిర్వహిస్తున్నారు. వాటికి సంబంధించిన మిగతా .. 2పే..

నవంబర్ 30న

ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా

ఏపీ, తెలంగాణలో మళ్లీ మారిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ షెడ్యూల్
రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా వెల్లడి
సీఈవోల విజ్ఞప్తి మేరకు షెడ్యూల్‌ను మార్చిన కేంద్ర ఎన్నికల సంఘం
తెలంగాణలో నవంబర్ 26, ఏపీలో నవంబర్ 20 వరకు పొడిగించిన అభ్యంతరాల గడువు
తెలంగాణలో 2.59 కోట్లు, ఏపీలో 42.55 లక్షల ఓటర్ల పేర్లకు తుది జాబితాలో చోటు



అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : రెండు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి మార్పు చేసింది. రెండు రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల (సీఈవోల) విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. తాజా మార్పులతో రెండు రాష్ట్రాల్లోనూ ఓటర్ల తుది జాబితా నవంబర్ 30వ తేదీన ప్రచురితం కానుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం రెండు రాష్ట్రాల సీఈవోలకు వేర్వేరుగా సమాచారం అందించింది. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులపై వచ్చిన క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి సంబంధించిన గడువును తెలంగాణలో నవంబర్ 26 వరకు, ఆంధ్రప్రదేశ్‌లో నవంబర్ 20 వరకు పొడిగించింది. వాస్తవానికి పాత షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నవంబర్ 9న, ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబర్ 30నే తుది జాబితా విడుదల కావాల్సి ఉంది. అయితే, క్షేత్రస్థాయిలో మిగతా .. 2పే..

ఏపీలో పురపోరుకు

అన్ని ఏర్పాట్లు పూర్తి

ఎన్నికల సంఘం




అమరావతి, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : నవంబరు 1న జరిగే పురపోరుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. 100 పట్టణ స్థానిక సంస్థలకు గాను 8 పూర్తి స్థాయిలో ఏకగ్రీవం కావడంతో మిగిలిన 92 స్థానాల్లో పోలింగ్‌కు సిబ్బంది పూర్తి స్థాయిలో సన్నద్ధంగా మిగతా .. 2పే..

పులివెందులలో నామినేషన్లు వేసుకోలేకపోయారు..

చొక్కా మడత పెడతారా?

దేవినేని ఉమా



తాడేపల్లి, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : "చొక్కా మడతపెట్టి 2.0 అంటూ మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి, సొంత నియోజకవర్గం పులివెందులలోనే 65 ఎంపీటీసీ స్థానాలకు గాను 64 చోట్ల నామినేషన్లు వేయలేని దుస్థితిలో ఉన్నారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు చొక్కా మడతపెడతానని మాట్లాడటం సిగ్గుచేటు" అని మాజీ మంత్రి, టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్రస్థాయిలో విమర్శించారు. తాడేపల్లిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర మిగతా .. 2పే..

హైస్పీడ్ రైళ్ల పనులు వేగవంతం చేయాలి

కేంద్రమంత్రిని కోరిన సీఎం రేవంత్ రెడ్డి



ఢిల్లీ, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : తెలంగాణకు ప్రకటించిన హైస్పీడ్ రైల్ పనులు వేగవంతం చేయాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్ – పుణె, హైదరాబాద్ – బెంగళూరు, హైదరాబాద్ – చెన్నై కారిడార్ల కోసం కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు కొన్ని మార్పులను మిగతా .. 2పే..

అమెరికా ఎన్నికల్లో ఓటేసి..


చరిత్ర సృష్టించిన పోప్



అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఎన్నికల్లో పోప్ లియో-14 తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. అమెరికా ఎన్నికల్లో ఓటు వేసిన తొలి పోప్‌గానూ ఆయన చరిత్ర సృష్టించారు. మెయిల్ -ఇన్

సీనియర్ ఐపీఎస్ అధికారి

ఎన్.బాలసుబ్రహ్మణ్యం కన్నుమూత



అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పోలీస్ మరియు పాలనా విభాగాల్లో తీవ్ర విషాదం నెలకొంది. సీనియర్ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బాలసుబ్రహ్మణ్యం కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన, అమెరికాలోని న్యూయార్క్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన అకాల మరణం పోలీస్ మరియు ప్రభుత్వ శాఖల్లో తీరని లోటును మిగిల్చింది. 1994 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన మిగతా .. 2పే..

నా చెల్లి అపర్ణ సమర్థురాలు.. గెలిపించండి

గుంటూరు మేయర్ ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి నటుడు జగపతి బాబు మద్దతు
టీడీపీ-జనసేన-బీజేపీ అభ్యర్థి లక్ష్మీ అపర్ణ కోసం వీడియో సందేశం
సైకిల్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి



గుంటూరు, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : గుంటూరు నగర మేయర్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎన్డీఏ కూటమి (టీడీపీ-జనసేన-బీజేపీ) మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోవెలమూడి లక్ష్మీ అపర్ణకు మద్దతుగా ప్రముఖ సినీ నటుడు జగపతి బాబు ప్రచారం బరిలోకి దిగారు. ఓటర్లను అభ్యర్థిస్తూ ఆయన ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని మిగతా .. 2పే..

వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డికి

హైకోర్టులో ఎదురుదెబ్బ



అమరావతి, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : అన్నమయ్య జిల్లా పుంగనూరులో నామినేషన్ల సందర్భంగా జరిగిన ఘర్షణలు, ఉద్రిక్తతల నేపథ్యంలో వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పుంగనూరు పోలీసులు తనపై నమోదు చేసిన 4 కేసులు కొట్టివేయాలని కోరుతూ మిథున్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. అరెస్టు నుంచి రక్షణ కల్పించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. మిథున్‌రెడ్డి వల్ల 30 మంది గాయపడ్డారని మిగతా .. 2పే..

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి ఒక్కరినీ ఆదుకుంటాం

అదనంగా మీమా పరిహారం రైతుకు అందగా నిలుస్తుంది" అని వివరించారు. పంట కాలువల్లో పూడిక కారణంగా నీటి ప్రవాహం సరిగా లేక పంటలు ముంపునకు గురవుతున్నాయని రైతులు సీఎం దృష్టికి తీసుకురగా, ఆయన తక్షణమే స్పందించారు. గోదావరి డెల్టా కాలువల ఆధునీకరణకు రూ.3 వేల కోట్లు కేటాయించామని, త్వరలోనే పనులు ప్రారంభించి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. రైతులు ప్రకృతి సేద్యం వైపు దృష్టి సారిస్తే, పంటలకు మంచి డిమాండ్ వస్తుందని, ఆదాయం కూడా పెరుగుతుందని సూచించారు.

నేలకొరిగిన 15 వేల విద్యుత్ స్తంభాలు

తుపాను ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా 15 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, ఇది విద్యుత్ సరఫరాకు పెను సవాలుగా మారిందని సీఎం తెలిపారు. "రేపు సాయంత్రానికల్లా రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరిస్తాం. తాలుత గృహ అవసరాలకు, ఆ తర్వాత వ్యవసాయానికి విద్యుత్ అందిస్తాం" అని ప్రకటించారు. అవసరమైతే తెలంగాణ నుంచి కూడా అదనపు సిబ్బందిని రప్పించి పనులు వేగవంతం చేస్తున్నట్లు వెల్లడించారు. పునరుద్ధరణ పనులను స్వయంగా పరిశీలించిన ఆయన, కార్మికులతో కలిసి విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టేందుకు సహకరించి వారిలో స్ఫూర్తి నింపారు. విపత్తర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందిని, కార్మికులను ముఖ్యమంత్రి అభినందించారు. ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలోనే 12,500 చెట్లు కూలిపోయాయని, వాటిని తొలగించి రవాణా వ్యవస్థను పునరుద్ధరిస్తున్నామని చెప్పారు. ప్రైవేట్ టెలికాం టవర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో కమ్యూనికేషన్ వ్యవస్థకు అంతరాయం ఏర్పడిందని, వాటిని కూడా త్వరగా పునరుద్ధరిస్తామని తెలిపారు.

షెల్టర్‌లో బాధితులకు భరోసా.. మత్స్యకారులకు హామీ

అనంతరం మొగల్తూరు మండలం మాట్లాపై గ్రామంలోని తుపాను పునరావాస కేంద్రాన్ని (షెల్టర్) ముఖ్యమంత్రి సందర్శించారు. గత నాలుగు రోజులుగా అక్కడే ఆశ్రయం పొందుతున్న మహిళలు, వృద్ధులు, చిన్నారులతో మాట్లాడారు. తుపాను తీరం దాటే సమయంలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని గడిపామని, తీవ్ర భయాందోళనకు గురయ్యామని బాధితులు సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, "ప్రభుత్వం ముందుగానే హెచ్చరికలు జారీ చేసి, ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం వల్లే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. మీ ప్రాణాలకు మాది భరోసా" అని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వశిష్ట గోదావరి ముఖద్వారం వద్ద పూడిక సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల వేటకు వెళ్లడం కష్టంగా మారిందని మత్స్యకారులు సీఎం దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఆయన, నమ్ముద్ర ముఖద్వారం వద్ద పూడికను తొలగించి, మత్స్యకారులు సులభంగా వేట సాగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

రూ.4,600 కోట్ల నష్టం.. కేంద్ర బృందం పర్యటన

షెల్టర్ సందర్శన అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. 'అర్బట్' తుపాను ప్రభావాన్ని ప్రత్యక్షంగా పరిశీలించానని, ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారించేందుకు ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలు సత్ఫలితాలనిచ్చాయని అన్నారు. "రాత్రంతా సమీక్షలు నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేశాం. గతంతో పోలిస్తే ప్రాణ నష్టాన్ని భారీగా తగ్గించగలిగాం. అయినప్పటికీ, దురదృష్టవశాత్తూ ఏడుగురు మరణించడం బాధాకరం" అని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించామని తెలిపారు. తుపాను వల్ల ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రానికి రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లిందని, ఈ మేరకు కేంద్రానికి నివేదిక పంపామని చెప్పారు. పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేసి మరో నివేదిక అందిస్తామని, నష్ట తీవ్రతను పరిశీలించేందుకు కేంద్ర బృందం కూడా రాష్ట్రంలో పర్యటిస్తోందని వెల్లడించారు.

బాధితులకు నిత్యావసరాలు, రైతులకు నిధులు

తుపాను కష్టకాలంలోనూ రైతులకు అండగా నిలుస్తూ, పీఎం కిసాన్--అన్నదాత సుఖీభవ పథకం రెండో విడత నిధులను శుక్రవారం రైతుల ఖాతాల్లో జమ చేశామని సీఎం ప్రకటించారు. తుపాను బాధిత కుటుంబాలకు బియ్యంతో పాటు కందిపప్పు, పంటసూనె, బంగాళదుంపలు వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సహాయక శిబిరాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ అందేలా చర్యలు తీసుకున్నామని, తుపాను వల్ల నష్టపోయిన చిట్టడివరి వ్యక్తికి కూడా న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం బాధితులకు ఆయన స్వయంగా రేషన్ సరుకులు పంపిణీ చేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి వెంట మంత్రి నిమ్మల రామానాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

ఏపీకి కేంద్ర బృందం

శని, ఆదివారాల్లో (అక్టోబర్ 31, నవంబర్ 1) తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తుంది. రియల్-టైమ్ గవర్నెన్స్ సెంటర్‌లో తుపాను సమయంలో తీసుకున్న చర్యలు, నష్టంపై అధికారులు కేంద్ర బృందానికి వివరించనున్నారు. అనంతరం ఈ బృందం రెండుగా విడిపోయి క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంది. ఒక బృందం కోనసీమ, కాకినాడ జిల్లాల్లో, రెండో బృందం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పర్యటిస్తుంది. ఈ బృందం సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం కానుంది. ఇదిలా ఉండగా, 2026 థర్డ్ ఫీజన్‌లో నెలకొన్న కరవు పరిస్థితులను అంచనా వేసేందుకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ చిన్మయ్ గోట్మారే నేతృత్వంలోని మరో బృందం నవంబర్ 2, 3 తేదీల్లో రాష్ట్రంలో పర్యటిస్తుంది. పది మంది సభ్యులున్న ఈ బృందం రెండుగా విడిపోయి శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించి రైతులు, అధికారులతో మాట్లాడనుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 283 మండలాలను తీవ్ర కరవు, 105 మండలాలను మధ్యస్థ కరవు ప్రాంతాలుగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ బృందం నవంబర్ 4న ముఖ్యమంత్రితో భేటీ కానుంది.

తుపాను నష్టం అంచనా బృందం సభ్యులు: చిత్తరంజన్ దాస్ (జాయింట్ సెక్రటరీ, హోంశాఖ), ప్రశాంత్ ఆర్మోరికర్ (వ్యవసాయ శాఖ), రేఖారాణి కొల్లు (జలశక్తి మంత్రిత్వ శాఖ), హిమాలయ గర్గ్ (ఆర్థిక శాఖ), రాకేశ్ కుమార్ సింగ్ (రోడ్డు రవాణా), అలోక్ జవహర్ ((గ్రామీణాభివృద్ధి), ప్రణయ్ గర్గ్ (విద్యుత్ శాఖ), డా. ఎస్.వి.ఎస్.పి. శర్మ (ఇస్రో).

కరవు అధ్యయన బృందం సభ్యులు: చిన్మయ్ గోట్మారే (జాయింట్ సెక్రటరీ, వ్యవసాయ శాఖ), ప్రభా కాంతి, వినోద్ సమంత్ ((గ్రామీణాభివృద్ధి), పంకజ్ పహాడియా (ఆర్థిక శాఖ), ఎన్.వి. సతీష్ శీమకుర్తి (డైరెక్టరేట్ ఆఫ్ మానిటరింగ్), డా. కె. పొన్నుస్వామి (నూనె గింజల అభివృద్ధి), అనురాధ బటానా (నీతి ఆయోగ్), ధీరేంద్ర కుమార్, (ప్రదీప్ కుమార్ ((ప్రజా పంపిణీ), డా. సాక్షి ధరోరియా (పశుసంవర్ధక శాఖ).

సౌదీకి ఎయిరిండియా విమానాలు రద్దు

తెలిపాయి. నవంబర్ 14 వరకు ప్రయాణాల కోసం టికెట్ బుకింగ్ చేసుకున్న ప్రయాణికులకు రీ-బుకింగ్ కోసం (నవంబర్ 29 వరకు ప్రయాణించేందుకు) ఒకసారి అవకాశం కల్పించనున్నట్లు ఎయిరిండియా వెల్లడించింది. బుకింగ్ క్యాన్సిల్ చేసుకున్నట్లయితే పూర్తి స్థాయి రీఫండ్ పొందవచ్చని తెలిపింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో సౌదీలోని ఎయిర్‌పోర్టులే లక్ష్యంగా ఇరీవల దాడులు పెరిగాయి. మధ్యంతర ఎన్నికల తర్వాత ఇరాన్‌పై దాడులు ఉండవచ్చని అమెరికా సంకేతాలు ఇస్తోంది. దీంతో ఎయిరిండియా, ఇండిగో, ఆకాశ ఎయిర్ విమానయాన సంస్థలు సౌదీకి సర్వీసులను రద్దు చేశాయి. జెద్దా, దమ్మామ్, మదీనాలకు నవంబర్ 14వరకు ఇండిగో సర్వీసులు రద్దు చేయగా.. ఆకాశ ఎయిర్ మాత్రం రియాద్‌కు నవంబర్ 30 వరకు, జెద్దాకు నవంబర్ 10 వరకు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

పెను నష్టం తప్పింది

ఆయన తుపాను నష్టంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్నాల్ తుపాను తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ముందునుంచీ నిరంతరం పర్యవేక్షించడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామని చెప్పారు. మత్స్యకారులను సముద్రంలోకి వెళ్లకుండా ఆపడం వంటి చర్యలు సత్ఫలితాలనిచ్చాయన్నారు. అయితే, విద్యుత్ శాఖకు ఊహించని స్థాయిలో నష్టం వాటిల్లిందని, జిల్లావ్యాప్తంగా సుమారు 8,000 విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, 36 సబ్‌స్టేషన్లు పూర్తిగా దెబ్బతిన్నాయని వివరించారు. పునరుద్ధరణ పనులకు అవసరమైన సిబ్బంది, సామగ్రి అందుబాటులో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులకు క్షిప్తంగా ఉన్నాయని తెలిపారు. గురువారం క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించిన ముఖ్యమంత్రి... తక్షణమే తెలంగాణ నుంచి 1,000 మంది సిబ్బందిని రప్పించారని చెప్పారు. అలాగే, తమిళనాడు ప్రభుత్వంతో చర్చించి అక్కడి నుంచి కూడా అదనపు సిబ్బందిని రప్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు.

చొక్కా మడత పెడతారా?

కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్‌పై విరుచుకుపడ్డారు. చొక్కా మడతపెట్టాల్సింది ప్రజల మధ్య కాదని, తాడేపల్లి, ఇడుపులపాయ లేదా బెంగళూరు ప్యాలెస్‌లలో మడత పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. "తోలు ఒలుస్తా, తొక్క తీస్తా అంటూ అధికారులను బెదిరించే జగన్ మాటలు పిచ్చి ప్రేలాపనలు తప్ప మరొకటి కాదు. రాష్ట్రవ్యాప్తంగా 2,043 ఎంపీటీసీ, 77 జెడ్పీటీసీ స్థానాల్లో నామినేషన్లు వేయలేని పార్టీ వైసీపీ. గతంలో ఏ నియోజకవర్గంలో నామినేషన్లు వేయలేకపోతే అక్కడి ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వనని జగన్ చెప్పారు. మరి పులివెందుల ఎమ్మెల్యే అయిన జగన్‌కు ఇప్పుడు టికెట్ ఉందా?" అని దేవినేని ఉమా నూటిగా ప్రశ్నించారు. అర్బట్ తుపానుతో రాష్ట్రం అల్లకల్లోలమవుతుంటే, బాధితులను ఆదుకోవాల్సిన ప్రతిపక్ష నాయకుడు అధికారుల స్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం ఆయన కుట్ర రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తుపాను వస్తే జాతీయ రహదారిపై పరదాలు, షామియానాలు కట్టుకుని సమీక్షలు చేసిన జగన్‌కు, క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. రైతులు నీళ్లలో నిలబడి గోడు వెళ్లబోసుకుంటుంటే, పరదాల చాటు నుంచి పారిపోయిన వ్యక్తి ఇప్పుడు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రాజెక్టుల గురించి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, టీడీపీ హయాంలో రూ.68 వేల కోట్లతో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల పునాదుల మీదే జగన్ ఐదేళ్లు నీళ్లు నడిపించారని గుర్తుచేశారు. పట్టిసీమను 'ఒట్టి సీమ' అని, పంపులు పీకేస్తానని చెప్పిన జగన్, తన పాలనలో అదే ప్రాజెక్టుతో నీళ్లు ఇవ్వాల్సి వచ్చిందని ఎద్దేవా చేశారు. పురుషోత్తపట్నం, వైకుంఠపురం వంటి ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కేసులు వేయించి, కోర్టుల చుట్టూ తిప్పి రైతాంగానికి అన్యాయం చేశారని ఆరోపించారు.

తుపాను బాధితులకు ప్రభుత్వ అండ

ఒకవైపు జగన్ విమర్శలతో కాలం గడుపుతుంటే, మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తుపాను సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టిందని దేవినేని ఉమా తెలిపారు. సీఎం స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, రాత్రింబవళ్లు అధికారులను అప్రమత్తం చేస్తున్నారని చెప్పారు. సుమారు 40 వేల మంది సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారని, 84 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని వివరించారు. దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం, బాధితులకు నిత్యావసరాలు అందిస్తామన్నారు. ధాన్యం పంట నష్టపరిహారాన్ని హెక్టారుకు రూ.17 వేల నుంచి రూ.25 వేలకు పెంచామని, మత్స్యకారులు, చేనేత కార్మికులకు ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించామని తెలిపారు. దెబ్బతిన్న ఇళ్లకు రూ.10 వేల తక్షణ సాయం అందిస్తున్నామన్నారు.

సంక్షేమంలోనూ ముందంజ

విపత్తర పరిస్థితుల్లోనూ సంక్షేమ పథకాలు ఆగలేదని దేవినేని ఉమా స్పష్టం చేశారు. కేవలం 27 నెలల్లోనే పింఛన్ల కోసం రూ.79 వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద 47 లక్షల మంది రైతులకు ఏటా రూ.20 వేల చొప్పున అందిస్తున్నామని, ఇప్పటికే రూ.12,110 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని వెల్లడించారు. జగన్ ప్రభుత్వంలో రూ.1,700 కోట్ల ధాన్యం బకాయిలను కూడా కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వచ్చాక చెల్లించిందని గుర్తుచేశారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వంపై జగన్ చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి

ఉన్నారని మల్లికార్జున వెల్లడించారు. నవంబరు 1న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరుగుతుందని చెప్పారు. తుపాను, వర్షాల ఇబ్బందుల దృష్ట్యా ప్రభావిత ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఇచ్చే నివేదికలను బట్టి, అవసరమైతే నవంబరు 2న పోలింగ్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నవంబరు 3న ఓట్ల లెక్కింపు, ఫలితాల విడుదల కోసం పటిష్ట ఏర్పాట్లు చేశామన్నారు.

ఎన్.బాలసుబ్రహ్మణ్యం కన్నుమూత

బాలసుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ కేడర్‌లో అత్యంత కీలకమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. తన సుదీర్ఘ వృత్తి జీవితంలో రవాణా, సాంకేతిక, శాంతిభద్రతల విభాగాలలో విశేష సేవలందించారు. అనేక సందర్భాల్లో ఐఏఎస్ అధికారులకు సమానమైన హోదాల్లో ఆయన బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్‌గా, ఐంటెలిజెన్స్ ఐజీగా, ఈ-ప్రగతి అథారిటీ సీఈఓగా, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సీఈఓగా పనిచేసి ఆయన తనదైన ముద్ర వేశారు. ఈ ఏడాది (2026) ఆరంభంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఏపీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్, ఎండీగా నియమించింది. విధి నిర్వహణలో ఆయన కనబరిచిన నిబద్ధత, పనితీరు అందరి మన్ననలు పొందాయి. బాలసుబ్రహ్మణ్యం మృతి పట్ల ఏపీ పోలీస్ శాఖ, ఆర్టీసీ ఉన్నతాధికారులు, పలువురు ప్రముఖులు మరియు ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పట్టుబడిన అగ్నిమాపక అధికారి

పేలుడు పదార్థాల లైసెన్సులు 2028, 2035 సంవత్సరాల వరకు చెల్లుబాటులో ఉన్నాయి. దీపావళి సందర్భంగా తాత్కాలిక దుకాణాలకు అగ్నిమాపక అనుమతులు జారీ చేయడంతోపాటు ఇప్పటికే ఉన్న దుకాణాలను తనిఖీ చేసేందుకు ఒక్కో దుకాణానికి రూ.15 వేల చొప్పున మొత్తం రూ.75 వేలు ఇవ్వాలని శ్రీనివాస్ లంచం డిమాండ్ చేశారు. చివరకు రూ.65 వేలు తీసుకునేందుకు అంగీకరించారు. దీంతో బాధితుడు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన అధికారులు శుక్రవారం సాయంత్రం 6.44 గంటలకు శ్రీనివాస్ లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఆయన కుడిచేతి వేళ్లకు నిర్వహించిన రసాయన పరీక్షల్లో సానుకూల ఫలితం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

దుకాణాలపై చర్యలు తీసుకుంటామని బెదిరింపు

బాణాసంచా దుకాణాలకు ఇప్పటికే చెల్లుబాటయ్యే లైసెన్సులు ఉన్నప్పటికీ, దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసే దుకాణాల తనిఖీలు, అగ్నిమాపక అనుమతుల జారీ కోసం శ్రీనివాస్ లంచం డిమాండ్ చేసినట్లు అవినీతి నిరోధక శాఖ అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఎస్. భావ్య కిషోర్ తెలిపారు. డబ్బులు ఇవ్వకపోతే దుకాణాలపై చర్యలు తీసుకుంటామని బెదిరించడంతో బాధితుడు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఫిర్యాదు మేరకు నిర్వహించిన దాడిలో లంచం తీసుకుంటుండగా అధికారిని పట్టుకున్నామని, రసాయన పరీక్షలోనూ సానుకూల ఫలితం వచ్చిందని తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు.

లంచం అడిగితే ఫిర్యాదు చేయండి

ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు నిర్భయంగా అవినీతి నిరోధక శాఖ టోల్‌ఫ్రీ నంబరు 1064కు ఫిర్యాదు చేయాలని భావ్య కిషోర్ కోరారు. అదనపు పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయ నంబరు 9440446102కు కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. తూర్పుగోదావరి, కోనసీమ, కాకినాడ, పోలవరం జిల్లాల ప్రజలు అవినీతికి సంబంధించిన సమాచారాన్ని అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ దాడిలో అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఎస్. భావ్య కిషోర్‌తోపాటు ఇన్‌స్పెక్టర్లు ఎస్.వి. భాస్కరరావు, డి. వాసుకృష్ణ, వై. సతీష్, కె. గోవిందరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ, తెలంగాణ ఓటర్ల తుది జాబితా

ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడంతో సీతఁవేల అభ్యర్థన మేరకు ఈసీ గడువును పొడిగించింది. సవరించిన షెడ్యూల్ వివరాలను క్షేత్రస్థాయి అధికారులందరికీ తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని ఈసీ తమ ఆదేశాల్లో స్పష్టం చేసింది. ఆదేఖరుగా మార్పు చేసిన షెడ్యూల్ గురించి రాజకీయ పార్టీలకు కూడా రాతపూర్వకంగా సమాచారం అందించాలని సూచించింది.

గణాంకాల వివరాలు

ప్రత్యేక సవరణ ప్రక్రియ ప్రారంభానికి ముందు తెలంగాణలో 3,38,26,448 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,64,87,213 మంది మాత్రమే తమ వివరాలను నమోదు చేసుకున్నారు. మిగిలిన 73,39,235 మంది ఓటర్లను వలస వెళ్లినవారు, మరణించినవారు, చిరునామా మారినవారు, నకిలీ ఓట్ల కేటగిరీ కింద గుర్తించి డ్రాఫ్ట్ జాబితా నుంచి తొలగించారు. అక్టోబర్ 29 నాటికి అందిన సమాచారం ప్రకారం.. తెలంగాణలో జారీ చేసిన 92,88,188 నోటీసులకు గానూ 92,81,189 నోటీసులు ఓటర్లకు అందజేశారు. వీటిలో 92,08,443 నోటీసులపై వివరణ పూర్తయింది. ఇప్పటివరకు మొత్తం 2,59,22,684 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి అధికారులు ఆమోదం తెలిపారు. వీరిలో 59,31,395 మంది ఓటర్ల విషయంలో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించారు. మరో 30,64,168 మందిని 2002 నాటి జాబితా నుంచి మ్యాపింగ్ చేశారు. విచారణ అనంతరం 50,690 మంది ఓటర్ల జాబితాలో చేరడానికి అర్హులు కారని అధికారులు తేల్చారు. ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే.. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి 44,28,858 నోటీసులపై విచారణ పూర్తయింది. వీరిలో 42,55,630 మంది ఓటర్ల పేర్లను తుది జాబితాలో చేర్చడానికి ఆమోదం లభించింది. విచారణ తర్వాత 1,73,662 మంది ఓటర్లు జాబితాలో పోటు దక్కించుకోవడానికి అర్హులు కారని అధికారులు నిర్ధారించారు.

హైస్పీడ్ రైళ్ల పనులు వేగవంతం చేయాలి

సూచించినట్లు సీఎం వివరించారు. కేంద్ర ప్రభుత్వం అలైన్‌మెంట్ ఆమోదిస్తే భూ సేకరణను ప్రారంభిస్తామని సీఎం తెలిపారు. సాధ్యమైనంత త్వరగా అలైన్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. దిల్లీ రైలు భవన్‌లో అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన రేవంత్‌రెడ్డి.. రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులపై చర్చించారు. వికారాబాద్ – కృష్ణా కొత్త రైలు మార్గాన్ని వెంటనే మంజూరు చేయాలని కోరారు. వికారాబాద్ జిల్లా టేకులకోడ్ పరిసరాల్లో భారీ సున్నపురాయి నిక్షేపాలు బయటపడ్డాయని తెలిపిన సీఎం.. ఈ ప్రాంతాన్ని సిమెంట్, టెక్స్‌టైల్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ రీజినల్ రింగ్ రైలును అలైన్‌మెంట్ చేయాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. దోర్నకల్ – గద్వాల్, కల్వకుర్తి– మాచర్ల, కాచిగూడ – జగ్గయ్యపేట, పటాన్‌చెరు – ఆదిలాబాద్, బోధన్ – లాతూర్, అక్కన్నపేట బైపాస్ లైన్ మార్గాలను వెంటనే మంజూరు చేయాలని రైల్వే మంత్రిని సీఎం కోరారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో చేయనున్న మెగా కోచింగ్, ఫ్రైట్ మెయింటెనెన్స్ డిపోను మహబూబాబాద్ సమీపంలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిపో ఏర్పాటుకు అవసరమైన 409 ఎకరాల 1 గుంట భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు ఇప్పటికే అంగీకరించిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన పోప్

బ్యాలెట్ (ఇంటి నుంచే బ్యాలెట్ నింపి పంపించే పద్ధతి) ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నట్లు వాటికన్ మీడియా కార్యాలయం ధ్రువీకరించింది. అమెరికాలోని షికాగోలో జన్మించిన రాబర్ట్ ప్రివోస్ట్.. గతేడాది మేలో పోప్‌గా నియమితులైన విషయం తెలిసిందే. అమెరికాలో నవంబర్ 3న మధ్యంతర ఎన్నికలు జరగనుండగా.. పలు రాష్ట్రాల్లో ముందస్తు ఓటింగ్ మొదలైంది. ఇందులో భాగంగా ఇల్లినోయా రాష్ట్రంలోనూ ముందస్తు పోలింగ్ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే షికాగోలో పోప్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అవకాశం లభించినప్పుడల్లా అమెరికా పౌరుడిగా ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారని, గతంలో పెరూలో ఉన్నప్పుడూ ఓటు వేశారని వాటికన్ మీడియా విభాగం పేర్కొంది. ప్రజాస్వామ్య ప్రక్రియల్లో పాల్గొనడం పౌరుల హక్కు, బాధ్యత అని పోప్ విశ్వసిస్తారని తెలిపింది.

నా చెల్లి అపర్ణ సమర్థురాలు.. గెలిపించండి

విదురల చేశారు. ఈ సందేశంలో జగపతి బాబు మాట్లాడుతూ.. "ప్రజలు చాలా తెలివైనవారు. సాధారణ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించినందుకు గుంటూరు ప్రజలకు ధన్యవాదాలు. ఇప్పుడు నవంబర్ 1న జరగనున్న మేయర్ ఎన్నికల్లోనూ, మా చెల్లి కోవెలమూడి లక్ష్మీ అపర్ణను అదే విధంగా ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. "నా చెల్లికి మంచి మనసు ఉంది, సమర్థురాలు. తప్పకుండా గుంటూరుకు మంచి చేస్తుంది. మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఆమెను గెలిపించండి. ఆమెతో పాటు కూటమి కార్పొరేటర్ అభ్యర్థులందరినీ కూడా భారీ మెజారిటీతో గెలిపించండి" అని జగపతి బాబు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కూటమి మేయర్ అభ్యర్థిగా అపర్ణ నగరంలోని పలు డివిజన్లలో విస్తృతంగా పర్యటిస్తూ స్థానిక సమస్యల పరిష్కారం, నగర అభివృద్ధే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

హైకోర్టులో ఎదురుదెబ్బ

ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరు వైపులా వాదనలు విన్న ధర్మాసనం.. అరెస్టు నుంచి రక్షణ కల్పించేందుకు నిరాకరించింది. క్వాష్ పిటిషన్లపై విచారణను దిసెంబరు 28కి వాయిదా వేసింది. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా పుంగనూరులో వైకాపా, తెదేపా వర్గాల మధ్య తీవ్ర ఘర్షణలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే.

ఎడిటర్ వాయిస్

పోలింగ్‌కి కౌంట్ డౌన్ జనం నాడి చిక్కుతుందా?

ఏపీలో దాదాపుగా 30 నెలల తరువాత జనాలు ఓటు వేయబోతున్నారు. అయిదు విడతలుగా స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తొలి విడతకు నవంబర్ 1న తెర లేవనుంది. మొదటి విడతలో అర్బన్ బాడీస్ కి ఎన్నికలు జరుగుతున్నాయి. 87 మునిసిపాలిటీస్, 13 కార్పోరేషన్లు మొత్తంగా 100 చోట్ల ఎన్నికలు నిర్వహిస్తున్నారు. నవంబర్ 1వ తేదీ ఏపీలో ఒక బిగ్ జడ్జిమెంట్ డే గా ఉండబోతోంది. ఏపీలో 2024 మే 13న సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. 25 ఎంపీ, 175 ఎమ్మెల్యే సీట్లకు ఒకేసారి నిర్వహించిన ఈ ఎన్నికల ఫలితాలు జూన్ 4న విడుదల అయ్యాయి. ఆ ఎన్నికల్లో టీడీపీ కూటమి 95 సీట్ల షేర్ తో భారీ విజయాన్ని నమోదు చేసింది.

ప్రాధాన్యత అందుకే : నామమాత్రంగా వైసీపీ మిగిలింది. ఇక కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి రెండున్నరేళ్ళ తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ మధ్యలో ప్రజల ఆలోచనలు ఎలా ఉన్నాయి, ప్రభుత్వ విధానాల మీద ప్రజలు ఏమనుకుంటున్నారు కూటమి పాలన సంతృప్తిని ఇచ్చిందా లేదా అన్నది ఎంతో కొంత స్థానిక సంస్థల ఎన్నికల రూపంలో తెలుస్తుందా అన్నది అయితే చర్చగా ఉంది. ఎందుకంటే ఈ మధ్యలో మరే ఎన్నిక కానీ ఏ రకమైన తీర్పు కానీ జనం వైపు నుంచి రాలేదు. దాంతో స్థానిక సంస్థల ఎన్నికలకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. దాంతో స్థానిక సంస్థల ఎన్నికలను అటు అధికార కూటమి ఇటు విపక్ష వైసీపీ కూడా చాలా సీరియస్ గానే తీసుకున్నాయి. దాంతో నామినేషన్ల పర్వం నుంచే ఘర్షణ వాతావరణం ఏర్పడింది అని గుర్తు చేస్తున్నారు.

సహజంగా చూస్తే : ఇక స్థానిక సంస్థల ఎన్నికల తీరు చూస్తే సహజంగా అధికారంలో ఎవరు ఉంటారో వారి వైపే జనం తీర్పు ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వంలో ఉన్న పార్టీలకు ఓటు చేస్తే తమకు మేలు జరుగుతుందని, స్థానికంగా తమ ప్రాంతాలలో అభివృద్ధి జరుగుతుందని భావిస్తారు. అంతే కాదు ప్రభుత్వంతో కలసి నడవాలని మెజారిటీ జనాలు అనుకుంటారు. దాంతో స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల మీద పెద్దగా అంచనాలు అయితే రాజకీయంగా లేకపోయినా కొన్ని చోట్ల నుంచి వచ్చే విలక్షణ తీర్పులు మాత్రం ప్రత్యేకం అవుతాయి. వాటినే పట్టుకుని నిశితంగా పరిశీలన చేయడం జరుగుతుంది.

ఏకమొత్తంగా అంటూ : ఇక ఏకమొత్తంగా నూరు శాతం స్ట్రైక్ రేట్ ని కూటమి పార్టీలు సాధించాలని ఆ వైపు నుంచి ఘనమైన నినాదం వినిపిస్తోంది. 2024లో వచ్చిన రిజల్ట్ నే రిపీట్ చేయాలని కూడా కూటమి పార్టీలు కోరుకుంటున్నాయి. అదే సమయంలో రెండున్నరేళ్ల పాలన అంటే సగం పూర్తి అయినట్లే. దాంతో ఎక్కడో ఒక చోట అసంతృప్తి ఉంటుంది అని దానిని వెలికి తీస్తే తమకు 2029 ఎన్నికలకు దారి దొరికినట్లే అని విపక్ష వైసీపీ భావిస్తోంది. అందుకే ఈసారి స్థానిక ఎన్నికల్లో గట్టిగా తేల్చుకోవాలని వైసీపీ భావిస్తోంది. మొత్తం ఫలితాలు ఒక్కలా ఉండవని ఎంతో కొంత తేడా కనిపించినా అది తన విజయంగా భావించాలని దానినే పెద్దది చేసి చూపించాలని తద్వారా ప్రజల నాడిని పట్టుకుని ఇదే రేపటి సార్వత్రిక ఎన్నికల్లో తీర్పుగా మార్పుగా చూడాలని వైసీపీ భావిస్తుంది అన్నది కూడా ఉంది.

మంచిదే కదా : అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ మాత్రం ప్రతికూలత ఎక్కడ వచ్చినా దానిని సరిదిద్దుకునే చాన్స్ అధికార కూటమికి కచ్చితంగా ఉంటుంది. చేతిలో ఇంకా సగం పాలన ఉంటుంది కాబట్టి ఆ విధంగా చక్కబెట్టుకుని 2029 నాటికి గట్టిగా జనం వద్దకు వెళ్ళవచ్చు. అలా జనం ఏమనుకుంటున్నారు అన్నది తెలియడం అధికారంలో ఉన్న వారికే అవసరం అని అంటున్నారు. మరి అలా జరుగుతుందా జనం ఎక్కడైనా తమ భావనలు బయట పెడతారా లేదా గుంభనంగా ఉంటూ అధికార కూటమికే జై కొడతారా అన్నదే చూడాల్సి ఉంది. మొత్తం మీద చూస్తే కనుక లోకల్ బాడీస్ లో ఎంతో కొంత జనం నాడి పట్టడానికి పార్టీలే కాదు రాజకీయ విశ్లేషకులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి అలా జరుగుతుందా లేదా అన్నదే ఇంట్రెస్టింగ్ మ్యాటర్.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

క్రైమ్ వాయిస్

కోరుకొండ రోడ్డు ప్రమాదంలో

ఇద్దరు మృతి,ముగ్గురికి గాయాలు





కోరుకొండ, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : కోరుకొండ శివారు బూరుగుపూడి గుర్రాలబొమ్ముల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయని కోరుకొండ ఎస్సై ఆర్ శివాజీ తెలిపారు. శుక్రవారం ఎస్సై శివాజీ కథనం ప్రకారం రంగంపేట మండలం ఈలకోలను గ్రామానికి చెందిన పాల్లేటి అనిల్ కుమార్ (22), అంచురి చినరాజు (40) సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు తెలిపారు. ఈలకొలను గ్రామస్తులు ఆటోలో గోకవరం మండలం కృష్ణనిపాలెం వెళ్లి, తిరిగి వస్తుండగా కోరుకొండ గుర్రాలబొమ్ముల వద్ద రాజమండ్రి నుండి ఎదురుగా వస్తున్న లారీ, ఆటోను ఢీ కోవడంతో ఈ ప్రమాదం జరిగిందని, ఇద్దరు మృతి చెందడంతో మరో ఇరువురికి తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యంనిమిత్తం రాజమహేంద్ర వరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించ మన్నారు. మృతుని తండ్రి చిన్న వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. సంఘటన స్థలాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మూర్తి పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమన్నారు.

హైదరాబాద్- విజయవాడ హైవేపై కారు దగ్ధం

హైదరాబాద్, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా బాటసింగారం వద్ద హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై కారు దగ్ధమైంది. విజయవాడకు చెందిన తాడేపల్లి ప్రవీణ్ (33) ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం తన భార్యతో కలిసి కారులో విజయవాడ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరారు. హైదరాబాద్ శివారులోని బాటసింగారం వద్దకు రాగానే ఒక్కసారిగా కారులో మంటలు చెలరేగాయి. గమనించిన దంపతులు వెంటనే కారు నుంచి బయటకు వచ్చారు. స్థానికులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. క్షణాల్లో మంటలు కారు మొత్తం వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ప్రమాదం నుంచి భార్యాభర్తలు సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది.

కాలువలో గల్లంతైన

ఏఎన్ఎం మృతదేహం లభ్యం



కోరుకొండ, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : గత రెండు రోజుల కిందట 28వ తేదీ నాగంపల్లిలో కారం సత్యవతి ఏఎన్ఎంగా విధులు నిర్వహించి అనంతరం భార్యాభర్తలతో పాటు మరో సహోద్యోగి కలిసి ముగ్గురు మోటార్ సైకిల్ పై కోరుకొండ వైపు వస్తుండగా కోటికేశవరం వాగు వద్ద బైక్ తో సహా వరద నీటిలో కొట్టుకుపోయారు. ఎట్టకేలకు సత్యవతి భర్త, మరో సహోద్యోగి బయటపడగా, సత్యవతి ఆచూకీ తెలియకపోవడంతో భర్త కోరుకొండ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశాడన్నారు. కేసు నమోదు చేసిన కోరుకొండ పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం ఉదయం మృతదేహాన్ని కనుగొన్నట్లు ఎస్సై శివాజీ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమన్నారు.

విశాఖ పోర్టులో అగ్నిప్రమాదం

నిర్మాణంలో ఉన్న కన్వేయర్ బెల్ట్‌కు అంటుకున్న మంటలు

విశాఖపట్నం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : విశాఖ పోర్టు ట్రస్ట్ పరిధిలో ఈ మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సీ హార్స్ జంక్షన్ సమీపంలో ఉన్న జేఎం భక్షి కంపెనీ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఓ కన్వేయర్ బెల్ట్‌కు మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనతో పోర్టు సిబ్బంది, స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వివరాల్లోకి వెళితే, మధ్యాహ్నం సుమారు 1.45 గంటల సమయంలో కన్వేయర్ బెల్ట్‌పై ఒక్కసారిగా మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగిసిపడటంతో పాటు, దట్టమైన నల్లటి పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. సమాచారం అందుకున్న వెంటనే విశాఖ పోర్టు ట్రస్ట్ అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్లతో ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. కన్వేయర్ బెల్ట్ వద్ద జరుగుతున్న వెల్డింగ్ పనుల కారణంగా చెలరేగిన నిప్పురవ్వలే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఘటనపై పోర్టు అధికారులు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



విశ్వం వాయిస్

అవినీతిపై - అక్షర సమరం...

VISWAMVOICE TELUGU DAILY

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్లు



శనివారం, 31 అక్టోబర్, 2026

4

www.viswamvoice.com

సత్యం • సమగ్రం • సమూజ బద్ధత

www.viswamvoice.com



- స్థానిక ఎన్నికలపై గ్రామీణ ఓటర్లలో అయోమయం
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలనే అపోహలు
- స్థానిక ఎన్నికలపై గ్రామీణ ఓటర్లలో అవగాహన అవసరం

రాయవరం, విశ్వంవాయిస్ ప్రత్యేక కథనం

ఎన్నికలు అంటే చాలామంది గ్రామీణ ప్రజలకు ముందుగా గుర్తొచ్చేవి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు. ఆ తర్వాత గ్రామంలో జరిగే పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులను ఎన్నుకోవడం గురించి ఎక్కువగా అవగాహన ఉంటుంది. అయితే మండల, జిల్లా స్థాయిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల విషయానికి వచ్చేసరికి మాత్రం కొంతమంది గ్రామీణ ప్రజల్లో ఇప్పటికీ అయోమయం కనిపిస్తోంది. ముఖ్యంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు తమకు సంబంధించినవి కావని, పట్టభద్రులకు (డిగ్రీ అర్హత ఉన్న వారికి)మాత్రమే జరిగే ఎమ్మెల్సీ ఎన్నిక మాదిరిగా ఉంటాయని భావిస్తున్న వారు ఉండటం ఆందోళన కలిగించే విషయం. ముఖ్యంగా "ఎంపీటీసీ ఎన్నికల్లో మేము ఓటు వేయాలా..? అవి పట్టభద్రులకు సంబంధించిన ఎన్నికలు కాదా..?" అంటూ పలువురు గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్న పరిస్థితి చూస్తే స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం స్పష్టమవుతోంది.

స్థానిక సంస్థల ఎన్నికలు ఎవరికి..?

నిజానికి మన ప్రజాస్వామ్య వ్యవస్థల్లో గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజలకు చేరువుగా ఉంటూ పనిచేసే స్థానిక సంస్థలకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. గ్రామంలో సర్పంచ్, వార్డు సభ్యులను ఎన్నుకునే ఎన్నికలు ఎలా ఉంటాయో.. అదే విధంగా మండల స్థాయిలో ఎంపీటీసీ సభ్యులను, జిల్లా పరిషత్ స్థాయిలో జడ్పీటీసీ సభ్యులను ప్రజలు తమ ఓట్లతో ఎన్నుకుంటారు. దీనిలోనూ రెండు ఓట్లు ఉంటాయి వాటిని ఒకటి ఎంపీటీసీ, రెండవది జడ్పీటీసీ సభ్యులను ఎన్నుకోవడానికి ఉంటాయి. ఇవి గ్రామంలో ఓటు హక్కు ఉన్న అందరికీ వర్తించే ఎన్నికలు.. సామాన్య ప్రజల కోసం జరిగే ఎన్నికలే తప్ప.. పట్టభద్రులకు(డిగ్రీ విద్యార్హత ఉన్నవారికి) మాత్రమే సంబంధించినవి కావు.

ఎన్నికల నిర్వహణ ఎక్కడెక్కడ ఎలా..!

ఒక గ్రామంలో సర్పంచ్‌ను, వార్డు సభ్యుడిని ప్రజలు ఓటు హక్కు ద్వారా ఎన్నుకుంటారు. గ్రామస్థాయి దాటి మండల పరిషత్ పరిధిలోకి వెళ్లినప్పుడు ప్రతి గ్రామం నుండి ఎంపీటీసీ సభ్యులను ఎన్నుకునే హక్కు ఓటర్లకు ఉంటుంది. అలాగే జిల్లా పరిషత్ పరిధిలోని జడ్పీటీసీ ప్రాదేశిక నియోజకవర్గానికి చెందిన ఓటర్లు తమ జడ్పీటీసీ సభ్యుడిని ఎన్నుకుంటారు. ఇలా గ్రామానికి సర్పంచ్, మండలానికి ఎంపీటీసీ, జిల్లా పరిషత్‌కు జడ్పీటీసీ అనే స్థాయిలో ప్రజా ప్రతినిధుల వ్యవస్థ కొనసాగుతుంది. ఇక పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లకు కూడా స్థానిక ఎన్నికలు జరుగుతాయి. మున్సిపాలిటీల్లో కౌన్సిలర్లను, కార్పొరేషన్లలో కార్పొరేటర్లను ప్రజలు ఎన్నుకుంటారు. అయితే మేయర్, మున్సిపల్ చైర్‌పర్సన్ వంటి పదవులకు ఎన్నికయ్యే విధానం రాష్ట్రంలో అమలులో ఉన్న చట్టాలు, నిబంధనలను అనుసరించి ఎంపిక ఉంటుంది. అయితే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల విషయంలో పరిస్థితి వేరు. సంబంధిత ఎంపీటీసీ లేదా జడ్పీటీసీ ప్రాదేశిక నియోజకవర్గంలో సాధారణ ఓటరుగా సమోదై, ఓటు హక్కు ఉన్న అర్హత కలిగిన ప్రజలు ఈ ఎన్నికల్లో ఓటు వేస్తారు. అందుకు పట్టభద్రులై ఉండాల్సిన అవసరం లేదు.

ఎన్నికల విషయంలో నిర్లక్ష్యం వద్దు..

మన గ్రామంలో సర్పంచ్‌ను ఎన్నుకోవడానికి మనం ఓటు వేస్తున్నట్లే, మన మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యుడిని, మన జడ్పీటీసీ ప్రాదేశిక నియోజకవర్గానికి చెందిన జడ్పీటీసీ సభ్యుడిని ఎన్నుకోవడానికి కూడా ఓటు వేయాల్సి ఉంటుంది. ఇవన్నీ ప్రజల స్థానిక పరిపాలనతో నేరుగా సంబంధం ఉన్న ఎన్నికలే. అయితే ఈ ఎన్నికల ప్రాధాన్యాన్ని చాలామంది పట్టించుకోకపోవడం మరో సమస్యగా కనిపిస్తోంది. రహదారులు, తాగునీరు, పారిశుధ్యం, గ్రామీణ మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ సంక్షేమ పథకాల అమలు వంటి అనేక అంశాల్లో స్థానిక సంస్థల పాత్ర ఉంటుంది. అందువల్ల స్థానిక సంస్థలకు ప్రజలు ఎన్నుకునే ప్రతినిధులు కూడా తమ ప్రాంత అభివృద్ధిలో కీలకంగా ఉంటారు. ఎన్నికలు అంటే కేవలం ఎమ్మెల్యే, ఎంపీ, సర్పంచ్‌ను ఎన్నుకోవడం మాత్రమే కాదని.. మన చుట్టూ ఉన్న స్థానిక పరిపాలనా వ్యవస్థలోనూ ప్రజల ఓటుకు అంతే విలువ ఉందని ప్రతి ఓటరు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఎవరి కోసం.. ఎందుకు.. ఎవరికి ఓటు వేయాలని విషయం కూడా అవగాహన కలిగి ఉండడం అవసరం. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు ఏ ఎన్నికకు, ఏ పదవికి, ఎవరిని ఎన్నుకోవడానికి ఉపయోగపడుతుందో తెలుసుకున్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు చిన్న ఎన్నికలు కావు.. ప్రజల రోజువారీ జీవితంతో నేరుగా ముడిపడిన అత్యంత కీలకమైన ఎన్నికలు.

తుఫాను బాధిత రైతులను ఆదుకుంటాం

దెబ్బతిన్న వరి, అరటి పంటల పరిశీలన..

ప్రతి రైతుకూ పరిహారం అందేలా చర్యలు : మంత్రి కందుల దుర్గేష్



నిడదవోలు, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : తుఫాను ప్రభా వంతో పంటలు నష్టపోయిన రైతుల ను ప్రభుత్వం అన్ని విధాలా ఆదు కుంటుందని రాష్ట్ర పర్యాటక, సాం స్కృతిక, చలనచిత్ర శాఖ మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో తుఫాను ధాటికి నేలకొరి గిన వరి పంటలను, దెబ్బతిన్న అరటి తోటలను గురువారం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బూరుగుపల్లి శేషారావుతో కలిసి పరిశీలించారు. పంట పొలాలను సందర్శించి బాధిత రైతులతో మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో తుఫాను కారణంగా నష్టపోవడం బాధాకరమన్నారు. పంట నష్ట వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో సేకరిస్తున్నారని, అర్హులైన ప్రతి రైతుకూ సకాలంలో పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున పూర్తి వివరాలను వెల్లడించలేమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనల మేరకు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రహదారులపై కూలిన చెట్ల తొలగింపు, విద్యుత్తు పునరుద్ధరణ, తాగునీటి సరఫరా వంటి అత్యవసర పనులను అధికారులు వేగవంతం చేశారని వివరించారు. బుధవారం నిడదవోలు మండలం పందలపర్రు గ్రామంలో పర్యటించినప్పుడు ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు 600 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించామని తెలిపారు. నియోజకవర్గంలో తుఫాను ప్రభావం పూర్తిగా తొలగి సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని నిరంతర పర్యవేక్షిస్తానని మంత్రి స్పష్టం చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు

బీజేపీ పరిశీలకుల నియామకం

నియోజకవర్గాల వారీగా కో-ఆర్డినేటర్ల నియామకం



రాయవరం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గాల వారీగా అసెంబ్లీ కోఆర్డినేటర్లను, పరిశీలకులను నియమించింది. ఎన్నికల ప్రక్రియలో పార్టీ కార్యకలాపాలను సమన్వయం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం చేసేందుకు వీరిని నియమించినట్లు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, మండపేట నియోజకవర్గ పరిశీలకులు చాట్రాతి జానకిరాంబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు రాజోలు నియోజకవర్గానికి అడబాల రాంబాబు, మాలే శ్రీనివాస్ నగేష్, పి.గన్నవరం నియోజకవర్గానికి కటికి రెడ్డి తమ్మయ్య నాయుడు, కమ్ముజు శ్రీనివాస్, అమలాపురం నియోజకవర్గానికి సంసాని వెంకటరత్నకుమార్, ఆకుల వీరబాబు, కొత్తపేట నియోజకవర్గానికి పాలారి సత్యానందం, త.మలపూరి రామకృష్ణారెడ్డి, ముమ్మిడివరం నియోజకవర్గానికి గొల్ల కోటి వెంకటరెడ్డి, కోవూనాతి దత్తాత్రేయలను నియమించారు. అలాగే రామచంద్రపురం నియోజకవర్గానికి కర్రి చిట్టిబాబు, సలాది శేఖర్, మండపేట నియోజకవర్గానికి చాట్రాతి జానకిరాంబాబు, గొదవర్తి రామచంద్రరావులను నియమించినట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల వ్యూహం, పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాల్లో నియోజకవర్గాల వారీగా పరిశీలకులు కీలకపాత్ర పోషించనున్నారని జానకిరాంబాబు పేర్కొన్నారు. ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బీజేపీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

మంపు ప్రాంతాలను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ ఆదిత్య శర్మ



కోరుకొండ, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : మండలంలోని ఇటీవల అర్నాల్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న మునగల, కోరుకొండ, శ్రీరంగపట్నం, జంబుపట్నం గ్రామాల్లో మంపు ప్రాంతాన్ని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఆదిత్య శర్మ వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయాశాఖ అధికారులు సందర్శించి మంపు పొలాలను తిలకించారు.శుక్రవారం కోరుకొండ మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల అర్నాల్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పొలాలను తిలకించి, నష్టాన్ని ఏ విధంగా అంచనా వేయాలి, బాగున్న పంటను ఏ విధంగా పరిరక్షించుకోవాలి తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో రైతులతో పాటు బాపట్ల అగ్రికల్చర్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఆకస్మికంగా జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఆదిత్య శర్మ విచ్చేసి, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు నుంచి విచ్చేసిన యూనివర్సిటీ డీన్ డాక్టర్ పి.మునిరత్నం తదితరులతో క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతుల సందేహాలను ఏ విధంగా నివృత్తి చేస్తున్నారు, ఎలా అవగాహన కల్పిస్తున్నారో పరిశీలించారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ పంటనష్టం జరిగిన ప్రతిరైతుకు ప్రభుత్వం నుంచి ఇన్పుట్ సబ్సిడీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఆదిత్య శర్మ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వర రావు, ఎడిఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయశాఖ అధికారిణి రామ తులసి,రైతులు తదితరు పాల్గొన్నారు.





తుఫాను వేళ ప్రజలకు అండగా ప్రభుత్వ యంత్రాంగం

26 పునరావాస కేంద్రాల్లో 3,500 మందికి ఆశ్రయం - రేయింబవళ్లు సేవలందించిన అధికారులు





కాట్రేనికోన, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : కాట్రేనికోన: ఒకవైపు ప్రచండ గాలులు.. మరోవైపు కుండపోత వర్షం.. సముద్ర తీర గ్రామాల్లో భయానక పరిస్థితులు నెలకొన్నా ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు అండగా నిలిచింది. తుఫాను ముప్పును ముందుగానే గుర్తించి అధికారులు చేపట్టిన సహాయక చర్యలు ప్రజలకు భరోసానిచ్చాయి. ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన క్షేత్రస్థాయి సిబ్బంది సేవలు అభినందనీయంగా నిలిచాయి. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలంలో అధికశాతం గ్రామాలు సముద్ర తీర ప్రాంతంలో ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో 26 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి సుమారు 3,500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తుఫాను తీరం దాటకముందే ప్రమాదకర ప్రాంతాల్లో చిక్కుకున్న ప్రజలను సహాయక బృందాల సాయంతో పడవల ద్వారా పునరావాస కేంద్రాలకు చేర్చారు. అక్కడ వారికి తాగునీరు, అల్పాహారం, భోజనం, వసతి వంటి సదుపాయాలను కల్పించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన చోట ప్రత్యామ్నాయంగా జనరేటర్లను ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం అందించారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు రేయింబవళ్లు అందుబాటులో ఉన్నారు. బాధితుల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సహాయక చర్యలను పర్యవేక్షించారు. రెవెన్యూ, మండల పరిషత్, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ బాధితులకు వైద్య సేవలు, ఆహారం, తాగునీరు అందించారు. తుఫాను సమయంలో తమ కుటుంబాల గురించి ఆందోళన చెందాల్సిన పరిస్థితులు ఉన్నప్పటికీ విధి నిర్వహణకే ప్రాధాన్యమిస్తూ ప్రజల రక్షణ కోసం సిబ్బంది కృషి చేశారు. విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలిచిన అధికారుల సేవలను మండల ప్రజలు అభినందిస్తున్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో సమన్వయంతో పనిచేస్తే ప్రజల ప్రాణాలను కాపాడటంతో పాటు నష్టాన్ని తగ్గించవచ్చని కాట్రేనికోనలో చేపట్టిన సహాయక చర్యలు మరోసారి నిరూపించాయి.

ఓటు అడిగే నైతిక హక్కు వైఎస్సార్‌సీపీకే ఉంది

రెండున్నరేళ్ల కూటమి పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పి ఓట్లు అడగాలి : మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



సీతానగరం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఉందని రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. గురువారం సీతానగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత ఐదేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతా మన్నారు. రెండు న్నరేళ్ల కూటమి పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పి ఎన్నికల్లో ఓట్లు అడగాలని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలకు సవాల్ విసిరారు. కూట్లు ప్రభుత్వ రైతులను పట్టించుకోలేదని అన్నా రు .వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాల న్నిటినీ చంద్రబాబు నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పథకంలో విద్యా ర్థులకు సుమారు రూ.10 వేల కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు.50 ఏళ్లు దాటిన వీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ. 1,500 ఇస్తా మని హామీ ఇచ్చి మోసంచేసిందన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పి,మోసం చేసిందన్నారు. రాజానగరనియోజకవర్గంలో రూ.215 కోట్లతో తాగునీటి ప్రాజెక్టును మంజూరు చేయడంతో పాటు, గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టిన ఘనత వైసిపిదే అన్నారు. సీతానగరంలో సూపర్ స్పెషాలిటీ స్థాయి ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన అన్ని అనుమ తులు తీసికొచ్చామన్నారు. బొబ్బిలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం స్టేజ్ దశలో నిలిచిపోయినా, దాన్ని పూర్తి చేసిం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవ డం లేదన్నారు.బొబ్బిలంక వంతెన నిర్మాణ పనులను సదీ గర్భంలోనూ వైఎస్సార్‌సీపీ హయాంలో పూర్తి చేశామన్నారు. నియోజకవర్గంలో 20 వేల ఇళ్ల స్థలాలు పంపిణీ చేయ డంతో పాటు, ఇళ్ల నిర్మాణానికి 11 వేల మందికి రుణాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వా నిదేనని చేర్కొన్నారు.పేదల రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్రయించే పరిస్థితులు నెలకొనడం సిగ్గుచేట న్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెర గడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనం దుర్భరంగా మారింద న్నారు.రానున్న ఐదో తేదీన నిర్వ హించే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్ని కల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థులను గెలిపించాలని జక్కంపూడి రాజా ప్రజలను కోరారు.ఈ సమావే శంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్య క్షుడు గంటా శ్రీనివాసరావు, జడ్పీ టీసీ అభ్యర్థి కరుటూరి శ్రీహరిబాబు, పార్టీ నాయకులు పెండుర్తి దేవదాస్, ద్వారంపూడి రామకృష్ణ, పెద్దపాటి రమేష్‌బాబు, పిచ్చుకల విజయ్, కాంద్రు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం తుఫాన్ బాధితులకు

సితార ఫౌండేషన్ చేయూత

ప్రజల కష్టాల్లో అండగా డాక్టర్ బలరామరెడ్డి ప్రగతి నర్సింగ్ హోమ్ - సితార ఫౌండేషన్

తుఫాను బాధితులకు ఉచితంగా తాగునీటి సరఫరా



రావులపాలెం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : తుఫాను ధాటికి జనజీవనం స్తంభించిపోయి తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ముమ్మిడివరం గ్రామ ప్రజలకు ప్రముఖ వైద్యులు డాక్టర్ బలరామరెడ్డి ప్రగతి నర్సింగ్ హోమ్ – సితారా ఫౌండేషన్ అధయహస్తం అందించింది. గ్రామంలో తలెత్తిన నీటి కొరతను గమనించి, నిన్న రాత్రి (29వ తేదీన) ఫౌండేషన్ ప్రతినిధులు ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా ఉచితంగా నీటిని సరఫరా చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛమైన తాగునీటితో పాటు, వారి రోజువారీ వాడుక అవసరాలకు కావలసిన నీటిని సమృద్ధిగా అందించారు. రాత్రంతా క్రమించి గ్రామస్థులందరికీ నీరు అందేలా సితారా ఫౌండేషన్ బృందం సహాయక చర్యలు చేపట్టింది. అపర సమయంలో తక్షణమే స్పందించి తమ దాహార్తిని తీర్చిన డాక్టర్ బలరామరెడ్డి ప్రగతి నర్సింగ్ హోమ్ సిబ్బందికి మరియు సితారా ఫౌండేషన్ ప్రతినిధులకు ముమ్మిడివరం గ్రామ ప్రజలు, నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. వైద్య సేవల్లోనే కాక ప్రజా సేవలోనూ ప్రగతి నర్సింగ్ హోమ్ ముందంజలో ఉంటుందని స్థానికులు కొనియాడారు.

అర్నబ్ తుఫాన్ కారణంగా మంచి నీటి కొరత ఉన్న పాడగట్లపల్లి గ్రామంలో

ఎన్డీఏ కూటమి మంచినీటి సరఫరా



రావులపాలెం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో అర్నబ్ తుఫాన్ కారణంగా విద్యుత్ అంతరాయం మంచినీటి కొరత తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఎన్డీఏ కూటమి తమ వంతు సహకారంగా జనరేటర్ సౌకర్యంతో మంచినీటి ట్యాంకులు నింపి ఊరు మొత్తం ఇబ్బంది పడుతున్న మహిళలకు కొంతమేర నీటి కొరత తీర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఎన్డీఏ కూటమి అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి విజయం తథ్యం : పాడగట్లపల్లి





రావులపాలెం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో రానున్న ఎంపీటీసీ జడ్పీటిసి ఎన్నికల సమరంలో ఎంటీటీసీ ఎన్డీఏ కూటమి బలపరిచిన బిని ఎంపీటీసీ 1 జనసేన అభ్యర్థి పాశం చింతారావు యాదవ్ ఎంపీటీసీ 2 తెలుగుదేశం పోలవరపు అంజనేయులు విజయం తథ్యమని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి మంచి పనులే వీరికి విజయం చేకూరుస్తాయని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో తెలియజేస్తున్నారు. గ్రామంలో మరిన్ని మంచి పనులు అభివృద్ధి కావాలంటే కూటమినే గెలిపించాలని అభ్యర్థులు తెలియజేస్తున్నారు. కలిసి ఉంటాం కలిసి పోరాడుతాం కలిసి విజయం సాధిస్తాం అని ముక్తకంఠంతో ఎన్డీఏ కూటమి తెలియజేస్తున్నారు.

లక్కల దుర్గ ప్రసాద్‌ను

భారీ మెజారిటీతో గెలిపించండి

డాక్టర్ బొండా సూర్యారావు పిలుపు



కాకినాడ రూరల్, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : కూటమి ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వేగంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యమని ప్రముఖ వైద్యులు డాక్టర్ బొండా సూర్యారావు స్పష్టం చేశారు. కరప మండలం వేకంగి ఎంపీటీసీ-1 స్థానానికి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లక్కల దుర్గ ప్రసాద్ గెలుపును కాంక్షిస్తూ ఈరోజు గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు వెలుగుల లచ్చ రావులో కలిసి ముమ్మర ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బొండా సూర్యారావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ బలపరిచిన కూటమి అభ్యర్థిని వేకంగి గ్రామ ఓటర్లు తమ పూర్తి మద్దతును ప్రకటించాలని కోరారు. గ్రామంలో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల కల్పన కూటమి అభ్యర్థితోనే సాధ్యమవుతుందని భరోసా ఇచ్చారు. ఓటర్లందరూ విజ్ఞతతో ఆలోచించి, జనసేన పార్టీ 'గాజు గ్లాసు' గుర్తుపై ఓటు వేసి లక్కల దుర్గ ప్రసాద్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన హృదయపూర్వకంగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, జనసైనికులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గోకవరం-1లో బీజేపీ అభ్యర్థి

విజయానికి విస్తృత ప్రచారం


ఇంటింటికీ వెళ్లి కరపత్రాల పంపిణీ.. కమలం గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి



గోకవరం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో గోకవరం-1 ఎంపీటీసీ స్థానానికి పోటీ చేస్తున్న కూటమి బలపరిచిన బీజేపీ అభ్యర్థి దోసపాటి నాగ వరలక్ష్మి విజయమే లక్ష్యంగా ఆ పార్టీ నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జగ్గంపేట నియోజకవర్గం బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయకర్త కంబాల శ్రీనివాసరావు శుక్రవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ నాయకుడు వరసాల ప్రసాదిత్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువతతో కలిసి న్యూ అంబేద్కర్ కాలనీ, అరవపేట, బంగాలిపేట, రవీంద్రనాథ్ కాలనీ, సంజీవయ్య నగర్, పాలెవారి తోట, ద్రవిడ కాలనీల్లో పర్యటించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలుసుకుని కరపత్రాలు పంపిణీ చేశారు. నాగ వరలక్ష్మికి కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఓక్కరిపై ఉందన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారా అభివృద్ధికి మద్దతు తెలిపినట్లవుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశాభివృద్ధికి కృషి చేస్తుండగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గోకవరం-1 ఎంపీటీసీ స్థానంలో నాగ వరలక్ష్మి విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి శ్రేణులు, మహిళా కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన

టిడిపి, జనసేన శ్రేణులు



సీతానగరం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : సీతానగరం మండ లం మండలం రాపాక గ్రా మంలో శుక్రవా రం రాత్రి జరిముడి, రాపాక గ్రామా లకు చెం దిన పలువురు 80 మంది టిడిపి జనసేనకు చెందిన నాయకులు కార్య కర్తలు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆధ్వ ర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి రాజా పార్టీ కండు వాలు కప్పి సా ధరంగా పార్టీలోకి ఆహ్వానిం చారు.రాపాక గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సుంకవల్లి సత్యనారాయణ చెరుకూరి ప్రసాద్, చెరుకూరి కృష్ణ, నల్లమాటి సత్యనా రాయణ, నల్లమోతు పెద్ద, రేలంగి చక్రయ్య, కర్ర లంక వెంకట సాయి, చుంద్రు స త్యనారాయణ, గర్రలంక శ్రీనివాస్ లతోపాటు పలు వురు కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జాలిముడి గ్రామానికి చెందిన కాకులపాటి రాజు, డెంకాని నాగేశ్వరశ్రీరావు, దొక్కా శేఖర్ (నాని), దొక్క శ్రీను, కాకులపాటి కళ్యాణ్,, కర్ర చందు, ఉర్ర పౌలు రాజు, షేక్ యాకబ్, డొక్కా పండులతోపాటు పలువురు కార్యకర్తలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కౌన్సిలర్‌గా గెలిపించి

వార్డు అభివృద్ధికి సహకరించండి



తుని/కోటనందూరు, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : కౌన్సిలర్‌గా గెలిపించి వార్డు అభివృద్ధికి సహకరించాలని కాకినాడ జిల్లా తుని మున్సిపల్ 6వ వార్డు కూటమి అభ్యర్థి గుడివాడ అప్పలనాయుడు మాస్టారు కోరారు. 6వ వార్డులో కూటమి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో అప్పలనాయుడు మాస్టారు ఓట్లు అభ్యర్థించారు. ప్రజలు ఘనంగా ఆదరిస్తూ అతని స్వాగతం పలుకుతూ దీవిస్తున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి అప్పలనాయుడు మాస్టారు మాట్లాడుతూ గత 15 సంవత్సరములలో ఇక్కడే ఉపాధ్యాయుడుగా పనిచేసి ఇక్కడే పదవి విరమణ పొంది ఇక్కడే శాశ్వతంగా ఇల్లు కట్టుకుని జీవిస్తున్నానని ఈ వార్డులో ఉన్న సమస్యలు అన్నికి తెలుసు అని సమస్యలు తీరాలంటే మున్సిపల్ కౌన్సిల్ కి కౌన్సిలర్ గా పంపిస్తే సమస్యలు తీరుస్తారని హామీ ఇస్తూ, ఈ నవంబర్ 1వ తేదీన జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని సందర్భంగా కోరారు. మున్సిపల్ చైర్మన్ గా పోటీ చేస్తున్న శరకణం శ్రీలతకు గ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

అర్నబ్ తుపాన్ వల్ల కల్గిన నష్టాన్ని అంచనా వేసేందుకు

కేంద్ర బృందాలు రాష్ట్రంలో పర్యటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడి





కాకినాడ, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : శని, ఆదివారాల్లో రాష్ట్రంలో 'అర్నబ్ తుపాను' ప్రభావిత జిల్లాల్లో కేంద్ర బృందం పర్యటన. కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో నష్టాల్ని పరిశీలించనున్న బృందం వివరించారు. అర్నబ్ తుపాను ప్రభావిత జిల్లాల్లో క్షేత్ర స్థాయిలో జరిగిన నష్టాలని అంచనా వేయడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ చిత్తరంజన్ దాష్ నేతృత్వంలో ఎడుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం (ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం) రేపు, ఎల్లుండి ప్రభావిత జిల్లాల్లో పర్యటించనుందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. శనివారం ఆర్టీజీఎస్ లో తుపాను సమయంలో తీసుకున్న చర్యలు, జరిగిన నష్టానికి ఉన్నతాధికారులు బృందానికి వివరించనున్నారు. అనంతరం తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రెండు బృందాలుగా ఏర్పడి పర్యటించనున్నట్లు తెలిపారు. మొదటి బృందంతో ఆర్టీజీఎస్ సీఈవో, ఎపిఎస్ఏంఏ ఎండీ ప్రఖర్ జైన్, రెండవ బృందంతో సెంకదరీ హెల్త్ డైరెక్టర్ చక్రధరబాబు పర్యటించనున్నారు. సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి తో సమావేశమయ్యే అవకాశం ఉందన్నారు. శనివారం టీం-1 కోనసీమ జిల్లాలో ; టీం-2 తూర్పుగోదావరి జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిపారు.ఆదివారం టీం-1 కాకినాడ జిల్లాలో ; టీం-2 పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించి నష్టాల్ని స్వయంగా పరిశీలించడంతో పాటు తుపాను బాధితులతో మాట్లాడనున్నట్లు పేర్కొన్నారు. ఐఏంసిడి సభ్యులు ప్రశాంత్ ఆర్మోకర్, ఏడీసీ, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ.రేఖారాణి కొల్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్, జల వనరుల మంత్రిత్వ శాఖ, సీడబ్ల్యూసీ.హిమాలయ గార్గ్, అసిస్టెంట్ డైరెక్టర్, వ్యయ విభాగం, ఆర్థిక మంత్రిత్వ శాఖ.రాకేష్ కుమార్ సింగ్ , సూపరింటెండింగ్ ఇంజనీర్, రోడ్డు రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ. అలోక్ జవహర్, డిప్యూటీ సెక్రటరీ, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ.ప్రణయ్ గార్గ్ ,డిప్యూటీ డైరెక్టర్, విద్యుత్ మంత్రిత్వ శాఖ.డాక్టర్ ఎస్.వి.ఎస్.పి. శర్మ, సైంటిస్ట్ 'ఎస్ ఎఫ్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఇస్రో. రాష్ట్రములో ఖరీఫ్2026 కరువు పరిస్థితులను పరిశీలించి అధ్యయనం చేయడానికి కేంద్ర వ్యవసాయ & రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ చిన్మయ్ గోట్మారే నేతృత్వంలోని కేంద్ర బృందం. కరువు ప్రభావిత శ్రీసత్యసాయి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో సోమ, మంగళవారాల్లో పర్యటించనున్నట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. పది మంది సభ్యులు రెండు బృందాలుగా క్షేత్రస్థాయిలో రైతులతో మాట్లాడి కరువు పరిస్థితిని విశ్లేషించనున్నట్లు తెలిపారు. కేంద్ర వ్యవసాయ శాఖ కరువు మాన్యువల్ నియమాల ప్రకారం ఖరీఫ్-2026 లో 283 మండలాల్లో తీవ్ర కరువు, 105 మండలాలలో మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. బుధవారం ఈ బృందం ముఖ్యమంత్రి తో సమావేశమయ్యే అవకాశం ఉందన్నారు. ఐఏంసిటి సభ్యులు ప్రభా కాంతి, అసిస్టెంట్ డైరెక్టర్, మహానోబిస్ నేషనల్ క్రాప్ ఫోర్కాస్ట్ సెంటర్.వినోద్ సామంత్, అండర్ సెక్రటరీ, గ్రామీణాభివృద్ధి శాఖ.పంకజ్ పవోడియా, డిప్యూటీ డైరెక్టర్, వ్యయ విభాగం.ఎన్.వి. సతీష్ సీమకుర్తి, డైరెక్టర్, మానిటరింగ్ అండ్ అప్రైజల్ డైరెక్టరేట్ డా. కె. పొన్నుసామి, డైరెక్టర్, ఆయిల్ అండ్ సీడ్స్ డెవలప్మెంట్,అనురాధ బటానా, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్, సీతి ఆయోగ్,ధీరేంద్ర కుమార్, ఆర్బిసి ప్రదీప్ కుమార్, అండర్ సెక్రటరీ, ఆహార, ప్రజా పంపిణీ శాఖ, డాక్టర్ సాక్షి భదౌరియా, పశుసంవర్ధక అధికారి, పశుసంవర్ధక మరియు పాడిపరిశ్రమ శాఖ, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్

కాకినాడ కలెక్టరేట్ నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ జిల్లా స్థానిక సంస్థల సాధారణ పరిశీలకులు బి. లావణ్య వేణి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, వ్యయ పరిశీలకులు గరుడ్ సంకేత్ సునీల్



కాకినాడ, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నవంబర్ 1 వ తేదీ న జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పై శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పూనేరా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల పరిశీలకులు, వ్యయ పరిశీలకుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా స్థానిక సంస్థల సాధారణ పరిశీలకులు బి.లావణ్య వేణి, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ వ్యయ పరిశీలకులు గరుడ్ సంకేత్ సునీల్ ఐఏఎస్ ఇతర అధికారుల తో కలిసి హాజరయ్యారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, పోలింగ్ సామాగ్రి పంపిణీ, రూట్ ఆఫీసర్లు, పోలింగ్ కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సదుపాయం, పోలింగ్ రోజున ముందస్తు మాక్ పోల్ నిర్వహణ, ఉదయం 7 గంటల నుంచి 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ నిర్వహణ, ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట బందోబస్తు, పోలీస్ రెవెన్యూ ఇతర శాఖల అధికారులు సమన్వయం, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలకు భద్రత, కౌంటింగ్ సంబంధించి కౌంటింగ్ కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్స్, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ అంశాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పూనేరా జిల్లా కలెక్టర్, ఎస్పీ, సాధారణ పరిశీలకులతో చర్చించి, మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ డాక్టర్ తిప్పే నాయక్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలే

వైసీపీని మళ్లీ అధికారంలోకి తీసుకొస్తాయి

మాజీ ఎంపీపీ గోపిశెట్టి పద్మజ బాబ్జి



కాకినాడ రూరల్, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలే ఆ పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొస్తాయని మాజీ ఎంపీపీ, వైఎస్సార్సీపీ జడ్పీటీసీ అభ్యర్థి గోపిశెట్టి పద్మజ బాబ్జి అన్నారు. కాకినాడ రూరల్ మండలం నేమం గ్రామంలోని శ్రీ పర్వతవర్ధిని సమేత శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి మరోసారి అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పద్మజ బాబ్జి మాట్లాడుతూ తమపై నమ్మకంతో వైఎస్సార్సీపీ అధిష్టానం జడ్పీటీసీ టికెట్ కేటాయించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతూ పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రజల మద్దతుతో వైఎస్సార్సీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేమం మాజీ సర్పంచ్ రామదేవ్ సూర్యప్రకాష్, మాజీ జడ్పీటీసీ నూరుకుర్తి రామకృష్ణ, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకురాలు జమ్ములమడుగు నాగమణి, కొప్పిశెట్టి గణేష్, తోటకూర శ్రీనివాస్, పలువురు వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్నబ్ తుఫాను నష్టాల అంచనాలను సిద్ధం చేయండి

వాస్తవ నష్టాలను మాత్రమే గణిస్తూ నమోదు చేసి నిర్దేశిత ప్రొఫార్మాలలో నివేదికలు సమర్పించాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



కాకినాడ, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : అర్నబ్ తుఫాను కారణంగా కాకినాడ జిల్లా లో ప్రాథమిక రంగాలకు సంబంధించి జరిగిన నష్టాల అంచనాలు (ఎన్యూమరేషన్) ప్రక్రియ ను అత్యంత వేగవంతంగా, పారదర్శకంగా,ప్రామాణికం గా పూర్తి చేసి నిర్దేశిత గడువు లోగా ప్రభుత్వానికి సమగ్ర నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పంట నష్ట అంచనాలను ఎన్యుమ రేషన్ ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు. ఆర్బుట్ తుఫాన్ ప్రభావంతో వ్యవసాయం,ఉద్యానవనం, మత్స్య, పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ తదితర రంగాలకు జరిగిన నష్టాల అంచనాలను ప్రాధాన్యత ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ నేపథ్యం లో సంబంధిత శాఖల అధికారులు నష్టాల వివరాలను నిర్దేశిత ప్రొఫార్మా ల్లో సమర్పించాలని సూచించారు.పునరుద్ధరణ పనులతో పాటు ఎన్నికల విధులు కూడా సమాంతరం గా కొనసాగుతున్నందున, అందుబాటులో ఉన్న సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయా లన్నారు.

నష్టాల నమోదు పారదర్శకంగా ఉండాలి

కొన్ని శాఖలు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా, మరికొన్ని శాఖలు ఆఫ్‌లైన్ విధా నంలో నష్టాల వివరాలను సేకరిస్తున్నందున, ఆన్ లైన్ లో నమోదు చేయ డంతో పాటు మాన్యువల్ రికార్డులను కూడా పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కేవలం క్షేత్రస్థాయిలో నిర్ధారించిన వాస్తవ నష్టాలను మాత్రమే నమోదు చేయాలని, ఎలాంటి అవాస్తవాలకు, తప్పుడు వివరాలకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా అంచనా ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మండల స్థాయిలో వ్యవ సాయం ఉద్యానవ సంరక్షణ శాఖలకు సంబంధించి ఎన్నికల విధులకు నియ మించి గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత పర్యవేక్షణ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలునిర్వహించాలని ఆదేశించారు. మాపర్ చెక్ ద్వారా వివరాలను ధ్రువీకరించిన అనంతరమే తుది నివేదికలుసమర్పించాలన్నారు. వ్యవసాయ శాఖ కు సంబం ధించి నష్టపోయిన పంట విస్తీర్ణం, నష్ట, చిన్నకారు రైతుల వివ రాలు, ఇసుక మేటలు పడిన భూముల విస్తీర్ణ వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఉద్యాన, పశుసంవర్ధక శాఖలకు సంబంధించి జరిగిన నష్టాలు, పశువుల నష్ట వివరాలు,వెటర్నరీ క్యాంపులు,వ్యాక్సి నేషన్ వివరాలు సమగ్రంగా సేకరించాలన్నారు. గృహాలు,రహదారులు, మత్స్య శాఖ తదితర విభాగాలకు సంబం ధించి కూడా ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మాల్లోనే పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. నష్టపరిహారం ప్రతి పాదనలో దూషికేషన్‌కు తావుండకూడదు. తుఫాను నష్టాలకు సంబంధించి పరిహారం ప్రతిపాదనలు రూపొందించే సమయంలో ఎలాంటి దూషికేషన్ జరగకుండా అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటికే ఇన్‌పుట్స్, స్లిప్పుల ద్వారా వివరాలు సేకరించి, ప్రతి పాదనలు సమర్పించిన నేపథ్యంలో అదే భూమికి సంబంధించి మరోసారి నష్టపరిహారం ప్రతిపాదించడం కుదా సంబంధిత జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.కాకినాడ జిల్లా వ్యాప్తంగా ముంప ప్రభావిత ప్రాంతాల్లో కూడా నష్టాల వివరాలను క్షుణ్ణం గా పరిశీలించి,ఇప్పటికే నమోదు చేసిన వివరాలతో సరిపోల్చిన తర్వాతే తుది ప్రతి పాదనలు సిద్ధం చేయాలన్నారు.నష్ట పరిహారం చెల్లింపుల్లో ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు జరగకుండా పూర్తి పారదర్శక పాటించాలని స్పష్టం చేశారు.

ఎన్నికల విధులతో సమన్వయంచేసుకుంటూ గడువులోగా పూర్తి చేయాలి

ఎన్నికల విధులపై భాగంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తి చేసుకున్న వెంటనే నష్టాల అంచనా ప్రక్రియ లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎన్నికల విధుల్లో పూర్తిగా నిమగ్నమైన సిబ్బంది తమ విధులు ముగిసిన వెంటనే, నవంబర్ 2వ తేదీ నాటికి ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసేలా ముందస్తు కార్యాచరణ రూపొందిం చుకోవాలన్నారు.ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు ముందస్తు చర్యలు, తుఫాన్లు, ప్రకృతి విప త్తుల సమయంలో ప్రాణ నష్టాన్ని ఏ విధంగా తగ్గించవచ్చనే అంశంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తుఫాన్లు ప్రకృతి విపత్తులు సమయంలో ప్రాణ,ఆస్తి నష్టాలను తగ్గించేందుకు అవసర మైన ముందస్తు చర్యలు, సమన్వయ వ్యవస్థలను బలోపేతం చేయాలని ఆదేశించారు. తుఫాను నష్టాల అంచనా, పరిశీలన, ప్రతిపాదనలు, పునరుద్ధరణ చర్యలన్నింటిలో అధికారులు బాధ్యత యుతంగావ్యవహరించాలని, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నష్టాల గణాంకాల సమగ్ర నివేదిక లను నిర్దేశిత గడువులోగా ప్రభుత్వానికి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు.

తుని మున్సిపాలిటీని

సునాయాసంగా కైవసం చేసుకుంటాం



తుని/కోటనందూరు, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా తుని మున్సిపాల్టీని సునాయాసంగా కైవసం చేసుకుంటామని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు. గెలుపు కూటమిదే అని ఆతాభావం వ్యక్తం చేసిన ఆమె కూటమి అభ్యర్థులకు ఆల్ బెస్ట్ చెప్పారు. ఛైర్పర్సన్ అభ్యర్థి శరకణం శ్రీలత మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు, జనసేన నాయకులు బార్లపూడి క్రాంతి,తోట సుధీర్,రామ్ కుమార్,వెలుగుల గోపాలకృష్ణ తదితరులతో కలిసి తుని కూటమి కార్యాలయంలో యనమల దివ్య మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆశీస్సులతో స్వర్ణాంధ్ర ప్రదేశ్ అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందన్నారు. వారి ఆశయ స్ఫూర్తితో ఈ రెండున్నర ఏళ్ళలో తుని పట్టణాభివృద్ధి, సుందరీకీకరణకు విశేష కృషి చేసామని అందుకు కృతజ్ఞతతో ఓటర్లు కూటమి వైపు నిలిచారన్నారు.ఎన్నికల ముందు చెప్పాం అవన్నీ చేసి చూపిస్తున్నామని ఎమ్మెల్యే యనమల దివ్య పేర్కొన్నారు. మీడియా సమావేశంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ, టౌన్ టీడీపీ అధ్యక్షురాలు కునుమంచి శోభారాణి,చోడిశెట్టి త్రిమూర్తి స్వామి, సూరంపూడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

యనమల దివ్య ఇంటింటా ప్రచారం – ప్రభ్యాధం పట్టిన ఓటర్లు

నిరుపేదల అందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని, ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలతో పేదల ఆర్థిక పురోభివృద్ధికి బాటలు పరిచామని భవిష్యత్‌లో అర్హత ఉన్నవారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు. తుని మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి శ్రీలత 2,3,4 వార్డుల కూటమి అభ్యర్థులకు మద్దతుగా యనమల దివ్య ఇంటింటా ప్రచారం చేసారు. ఓటర్లను నేరుగా కలిసిన ఆమె కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు.

కొవ్వూరు గ్రామంలో

పిల్లి అనంతలక్ష్మి ఎన్నికల ప్రచారం



కాకినాడ రూరల్, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ రూరల్ జడ్పీటీసీ కూటమి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి శుక్రవారం కొవ్వూరు గ్రామంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొవ్వూరు ఎంపీటీసీ-1 అభ్యర్థిని తోట కూర పద్మశ్రీ, ఎంపీటీసీ-2 అభ్యర్థి ఈరెళ్ల రాజేకుమార్ లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలను వివరిస్తూ మరోసారి ప్రజాసేవకు అవకాశం కల్పించాలని కోరారు. జడ్పీటీసీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై, ఎంపీటీసీ ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



తుపాన్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సేవలను అభినందనీయం

ప్రజలకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం - 24 గంటల్లో విద్యుత్ పునరుద్ధరణ..
అరగంటలోనే ముంపు ప్రాంతాల్లో నీటి తొలగింపు - మీడియా సమావేశంలో మజ్జి, బొమ్ముల, యర్నాగుల

రాజమహేంద్రవరం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : అర్నాబ్ తుపాను సమయంలో ప్రజలకు అండగా నిలుస్తూ, ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టి, విద్యుత్, డ్రైనేజీ సమస్యలను వేగంగా పరిష్కరించడంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సమర్థవంతంగా వ్యవహరించారని నగర టీడీపీ అధ్యక్షులు మజ్జి రాంబాబు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, జనసేన పార్టీ నగర అధ్యక్షులు యర్నాగుల శ్రీను ప్రశంసించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో నిరంతరం పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి, అధికారులను సమన్వయం చేసి సహాయక చర్యలను వేగవంతం చేసిన ఎమ్మెల్యే సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. శుక్రవారం రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు మాట్లాడుతూ.. తుపాను హెచ్చరికలు వెలువడిన వెంటనే ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ 42 డివిజన్లలోని కూటమి నాయకులు, కార్యకర్తలను అప్రమత్తం చేశారని తెలిపారు. ప్రతి వార్డులోనూ నాయకులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారన్నారు. టీడీపీతో పాటు బీజేపీ, జనసేన నాయకులు సమన్వయంతో పనిచేస్తూ ముంపు ప్రాంతాలు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. రోడ్డుకు అడ్డంగా చెట్లు కూలినప్పుడు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఎమ్మెల్యే స్వయంగా అక్కడే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన వైర్లను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించారని, 24 గంటల్లోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. గత వైకాపా పాలనలో వర్షాలు కురిస్తే నగరంలోని పలు ప్రాంతాలు రోజుల తరబడి ముంపులో ఉండేవని, ప్రస్తుతం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ముంపు ప్రాంతాల్లో అరగంట వ్యవధిలోనే నీటిని తొలగించేలా చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. హుదూద్ తుపాను సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో ఉండి సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించిన విషయాన్ని గుర్తుచేశారు. వైసీపీ నాయకులు సోషల్ మీడియాలో విమర్శలు చేయడం మానుకుని ప్రజల మధ్యకు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని హితవు పలికారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు క్షేత్రస్థాయిలో కనిపించకుండా, కేవలం రీల్స్ చేస్తూ, అభివృద్ధి పనులపై బురదజల్లే ప్రయత్నం చేయడం సరి కాదని స్థానిక వైకాపా నాయకులకు సూచించారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రం, రాజమహేంద్రవరం నగరం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధికి రూ.22 కోట్లు, అఖండ గోదావరి ప్రాజెక్టుకు రూ.100 కోట్లు, నగరంలోని ఆరు డివిజన్లలో తాగునీటి సమస్య పరిష్కారానికి సుమారు రూ.100 కోట్లతో పనులు చేపడుతున్నట్లు వివరించారు. హేవ్‌లాక్ బ్రిడ్జిని పర్యాటకంగా అభివృద్ధి చేయడంతో పాటు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని తెలిపారు.



అభివృద్ధి పనుల్లో భాగంగా వాటర్ పైప్‌లైన్లు, అండర్‌గ్రౌండ్ కేబుల్స్ ఏర్పాటు కోసం కొన్ని ప్రాంతాల్లో రోడ్లు తవ్వాల్సి వస్తోందని, తాత్కాలిక ఇబ్బందులను చూపించి అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదన్నారు. తుపాను సమయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజల మధ్య ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించారని, బీజేపీ తరఫున ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తున్నామని చెప్పారు. నగరంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం పది ఎకరాల స్థలాన్ని సమకూర్చేందుకు ఎమ్మెల్యే ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు. జనసేన పార్టీ నగర అధ్యక్షులు వై. శ్రీను మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనే చర్యలు చేపడుతున్నారని తెలిపారు. తుపాను సమయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఫోన్ కాల్స్‌కు స్పందిస్తూ, సమస్య తలెత్తిన ప్రాంతాలకు వెంటనే చేరుకుని అధికారులను అప్రమత్తం చేశారని ప్రశంసించారు. రాజమహేంద్రవరం అర్బన్ నియోజకవర్గంలో 850 మందికి పైగా లబ్ధిదారులకు రూ.7 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్) అందేలా ఎమ్మెల్యే వాసు కృషి చేశారని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కూడా నిధులు తీసుకొచ్చి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారని చెప్పారు. రివర్ ఫ్రంట్, అఖండ గోదావరి, స్పోర్ట్స్ కాంప్లెక్స్, భూగర్భ డ్రైనేజీ, అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్ వంటి శాశ్వత అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తుపాను వంటి విపత్కర పరిస్థితుల్లో రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపై కూడా ఉందని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, ఫేక్ వీడియోలతో ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం మానుకోవాలని వైసీపీ నాయకులకు సూచించారు. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా స్పందించి పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో కూటమి నాయకులు ఉప్పులూరి జానకి రామయ్య, బుడ్డిగ రవి, తంగెళ్ల బాబీ, కంటిపూడి శ్రీనివాస్, కంటిపూడి రాజేంద్రప్రసాద్, బూర రామచంద్రరావు, చొప్పర్ల భద్రరావు, అడబాల రామకృష్ణ, జామ్మి సత్యనారాయణ, రేలంగి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కడియపులంకలో భార్యాభర్తల రాజకీయ బంధం!

ఎంపీపీ పదవి కోసం రెండు జంటల పోటీ - స్థానిక ఎన్నికల వింతలు.. విశేషాలు



కడియం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : ఆహ్లాదకరమైన నర్సరీలకు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన తూర్పుగోదావరి జిల్లా కడియం మండలంలో స్థానిక ఎన్నికల వేడి పెరిగింది. అర్నాబ్ తుపాను ప్రభావంతో వాతావరణం చల్లబడినా, మండల పరిషత్ అధ్యక్ష పదవి కోసం రాజకీయ పోరు వేడెక్కింది. ఈ పదవిని సాధారణ మహిళకు కేటాయించడంతో ప్రధాన పార్టీల నుంచి పోటీ ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో భార్యలు ఎంపీపీ పదవిని లక్ష్యంగా చేసుకోగా, వారికి అండగా నిలిచేందుకు భర్తలు కూడా ఎంపీటీసీ అభ్యర్థులుగా బరిలోకి దిగడం చర్చనీయాంశమైంది.

కూటమి అభ్యర్థిగా పుణ్యవతి

కూటమి తరఫున తెలుగుదేశం పార్టీ నుంచి కడియపులంకకు చెందిన ప్రముఖ నర్సరీ రైతు బోడపాటి గోపాలకృష్ణ (గోపి) సతీమణి పుణ్యవతిని ఎంపీపీ అభ్యర్థిగా ప్రకటించారు. రాజమహేంద్రవరం మార్కెట్ కమిటీ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసిన గోపాలకృష్ణ, తన భార్య విజయానికి ప్రచారం ప్రారంభించారు. పుణ్యవతికి గతంలోనూ రాజకీయ అనుభవం ఉంది. 2014లో తెలుగుదేశం పార్టీ తరఫున ఎంపీటీసీగా విజయం సాధించారు. ప్రస్తుతం కడియపులంక ఆరో స్థానం నుంచి ఆమె పోటీ చేస్తుండగా, భర్త గోపాలకృష్ణ అదే గ్రామంలోని మొదటి స్థానం నుంచి బరిలో ఉన్నారు.

వైకాపా అభ్యర్థిగా రాజరాజేశ్వరి

వైకాపా తరఫున బుర్రిలంకకు చెందిన నర్సరీ రైతు, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా ఉండే తాడాల విష్ణు చక్రవర్తి సతీమణి రాజరాజేశ్వరిని ఎంపీపీ అభ్యర్థిగా ప్రకటించారు. ఆమె భర్త కూడా ఎంపీటీసీగా నామినేషన్ దాఖలు చేసి ప్రచారంలోకి దిగారు. రాజరాజేశ్వరి కడియపులంక మొదటి స్థానం నుంచి పోటీ చేస్తుండగా, అదే స్థానం నుంచి తెలుగుదేశం ఎంపీపీ అభ్యర్థి పుణ్యవతి భర్త గోపాలకృష్ణ కూడా బరిలో ఉండటంతో పోటీ ఆసక్తికరంగా మారింది. మరోవైపు విష్ణు చక్రవర్తి కడియపులంక మూడో స్థానం నుంచి భాజపా అభ్యర్థి నాగులపల్లి వీరబాబుతో తలపడుతున్నారు. ఇలా ఒకే మండలంలో, ఒకే గ్రామానికి చెందిన రెండు జంటలు ఎన్నికల బరిలో నిలవడం స్థానిక రాజకీయాల్లో ప్రత్యేక ఆకర్షణగా మారింది. భార్యల రాజకీయ భవిష్యత్తు కోసం భర్తలు కూడా పోటీకి దిగడం గ్రామాల్లో చర్చకు దారితీస్తోంది.

2014లోనూ ఇదే గ్రామం నుంచి జంట విజయం

కడియపులంకలో భార్యాభర్తలు కలిసి ఎన్నికల బరిలో దిగడం ఇదే తొలిసారి కాదు. 2014లో ఎంపీపీ పదవిని వెనుకబడిన తరగతుల మహిళకు కేటాయించిన సమయంలో, ఇదే గ్రామానికి చెందిన ప్రస్తుత ఏపీఐఐసీ సంచాలకుడు మార్గాని సత్యనారాయణ తన సతీమణి లక్ష్మితో కలిసి ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో ఇద్దరూ ఘన విజయం సాధించారు. అనంతరం లక్ష్మి ఐదేళ్లపాటు ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. ఇప్పుడు మరోసారి కడియపులంకలో రెండు జంటలు ఎన్నికల బరిలో నిలవడంతో 2014 నాటి రాజకీయ పరిణామాలు గుర్తుకొస్తున్నాయి. ఈసారి ఎంపీపీ పీఠం ఎవరిని వరిస్తుంది? భార్యల విజయానికి భర్తల రాజకీయ వ్యూహాలు ఎంతవరకు దోహదపడతాయి? అన్నది ఆసక్తికరంగా మారింది.

ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై

వైకాపా అభ్యర్థులకు దిశానిర్దేశం



కడియం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైకాపా ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు. కడియం మండలం కడియపులంక గ్రామంలో ఎంపీపీ అభ్యర్థి తాడాల విష్ణు చక్రవర్తికి చెందిన నర్సరీలో గురువారం ఆయన ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మండలంలోని 22 మంది ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులు ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయకర్త చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, మాజీ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు ఆకుల వీర్రాజు, మాజీ రాష్ట్ర సుందరీకరణ సంస్థ అధ్యక్షుడు చందన నాగేశ్వరరావు, యువజన విభాగం నాయకుడు జక్కంపూడి గణేష్, రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, మండల పార్టీ అధ్యక్షుడు యాదాల స్టాలిన్, జడ్పీటీసీ అభ్యర్థి కొత్తపల్లి నాగశివాజీ పాల్గొన్నారు. మండలంలోని పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

మధ్యాహ్నానికే

83 శాతం పింఛన్ల పంపిణీ

రూ.95.53 కోట్ల పింఛన్ల పంపిణీ..
క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ వేగంగా సాగుతోంది. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయానికి జిల్లాలో 83 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయింది. మొత్తం 2,65,029 మంది లబ్ధిదారులకు రూ.116.81 కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా, 2,19,980 మందికి రూ.95.53 కోట్లు అందజేశారు. రాజమహేంద్రవరం నగరంలోని నందం గనిరాజు సెంటర్, వెంకటేశ్వర మఠం వీధిలో జరుగుతున్న పింఛన్ల పంపిణీని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులకు పింఛన్లు అందుతున్న తీరును, పంపిణీ పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నిర్ణీత సమయంలో పింఛన్లు అందించాలని సూచించారు. మండలాల వారీగా నిడదవోలు పట్టణంలో అత్యధికంగా 88.24 శాతం, రాజమహేంద్రవరం పట్టణంలో 87.64 శాతం, నిడదవోలు మండలంలో 86.59 శాతం, కడియంలో 85.22 శాతం, గోపాలపురంలో 85.20 శాతం పంపిణీ పూర్తయింది. పెరవలిలో 84.99 శాతం, చాగల్లులో 84.86 శాతం, కొవ్వూరు పట్టణంలో 84.23 శాతం, దేవరపల్లిలో 84.19 శాతం, అనపర్తిలో 84.02 శాతం పురోగతి నమోదైంది. మండపేటలో 83.50 శాతం, తాళ్లపూడిలో 83.46 శాతం, మండపేట పట్టణంలో 83.23 శాతం, కోరుకొండలో 83.11 శాతం, రాజమహేంద్రవరం గ్రామీణంలో 82.69 శాతం, కొవ్వూరులో 82.31 శాతం పంపిణీ జరిగింది. గోకవరంలో 82.29 శాతం, బిక్కవోలులో 82.23 శాతం, రాజానగరంలో 82.12 శాతం, నల్లజర్లలో 82.05 శాతం, రాయవరంలో 80.62 శాతం పురోగతి నమోదైంది. సీతానగరంలో 79.92 శాతం, రంగంపేటలో 76.40 శాతం, ఉండ్రాజవరంలో 76.23 శాతం, కపిలేశ్వరపురంలో 75.75 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయింది. జిల్లా వ్యాప్తంగా అధికారులు, సిబ్బంది పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్నారు. కలెక్టర్ వెంట గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి. నాగేష్, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్యదర్శి శైలజావల్లి తదితరులు ఉన్నారు.

రాజమహేంద్రవరం మేయర్ పదవి

మాదిగలకు కేటాయించాలి

ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరికి మాదిగ, జనసేన నాయకుల వినతి



రాజమహేంద్రవరం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : రాజమహేంద్రవరం నగర మేయర్ పదవిని మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ రాజకీయ కార్యవర్గ సభ్యులు, జనసేన నాయకులు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ అభ్యర్థనను ఆమెకు వివరించారు. భారతీయ జనతా పార్టీలో కష్టపడి పనిచేస్తున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన తూర్పుగోదావరి జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు తగరం సురేష్‌బాబుకు మేయర్ పదవి అవకాశం కల్పించాలని కోరారు. మాదిగ సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యం కల్పించడంతోపాటు, పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులకు గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు, దొండపాటి క్రిస్టోఫర్, వైరాల అప్పారావు, యల్లబిల్లి ఝాన్సీ, జనసేన నాయకులు బోయలపల్లి సుందరయ్య, అనపర్తి సురేంద్ర, గాలింకి రాము, బంటుపల్లి బాలు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం శివాలయంలో

వైభవంగా నాలుగు హోమాలు

లోకకళ్యాణం, ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజలు



సీతానగరం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : లోకకళ్యాణం, ప్రజల శ్రేయస్సు, సకల జీవకోటికి ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా కలగాలని ఆకాంక్షిస్తూ సీతానగరం గ్రామంలోని ప్రముఖ శివాలయంలో శుక్రవారం ప్రత్యేక హోమాలు వైభవంగా నిర్వహించారు. రాజానగరం శాసనసభ్యుడు బత్తుల బలరామకృష్ణ అల్లుడు తోట పవన్‌కుమార్, కుమార్తె ప్రత్యూషాదేవి దంపతుల ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. తమిళనాడు నుంచి విచ్చేసిన వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. విఘ్నాలు తొలగి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని లక్ష్మీగణపతి హోమం, సర్వ ఆపదలు తొలగి ఆయురారోగ్యాలు కలగాలని రుద్ర హోమం నిర్వహించారు. దుష్టశక్తులు నశించి ప్రకృతి విపత్తుల నుంచి రక్షణ లభించాలని చండీ హోమం, విజయప్రాప్తి కలగాలని సుదర్శన హోమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యజ్ఞగుండం వద్ద వేదపండితుల మంత్రోచ్ఛారణలు, నెయ్యి, హోమద్రవ్యాలు, పట్టువస్త్రాల సమర్పణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా రూడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని యజ్ఞ క్రతువును తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

తుఫాను బాధిత రైతులకు వైకాపా నేతల పరామర్శ



కడియం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : ఇటీవల ఆర్ణబ్ తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను వైకాపా జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ గురువారం పరామర్శించారు. కడియం గ్రామంలోని ఆవ ప్రాంతంలో దెబ్బతిన్న పంట పొలాలను సందర్శించి, రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుఫాను ప్రభావంతో పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ ఆకుల వీర్రాజు, రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, మండల పార్టీ అధ్యక్షుడు యాదాల స్టాలిన్, ఎంపీపీ అభ్యర్థి తాడాల విష్ణు చక్రవర్తి, జడ్పీటీసీ అభ్యర్థి కొత్తపల్లి నాగశివాజీ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఎన్ఎం కారం సత్యవతి మృతదేహం లభ్యం



సీతానగరం, అక్టోబర్ 30, విశ్వం వాయిస్ న్యూస్ : సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం పరిధిలో ఉన్న నాగంపల్లి స్వర్ణ గ్రామ ఎ ఎన్ ఎం గేడ్-3 కారం సత్య వతి 28/10/26 వ తేదీన ఆర్నాబ్ సైక్లోన్ డ్యూటీ ముగించుకుని నాగం పల్లి నుంచి ఇంటికి వెళ్లే దారిలో మధ్యాహ్నం 3గం.కు కోటి కేశవరం గ్రామం దగ్గరలో ఉన్న ఇసుక కాలు వ దాటుచుండగా ప్రమాదవసత్తు ఇసుక కాలువలోకి కొట్టుకుపోయి ఆమె ఆచూకీ లభించలేదు.కాలువ లో ఆమె కోసం గాలిస్తుండగా శుక్ర వారం ఉదయం 10 గం. ఆమె మృతదేహం కోటికేశవరం దగ్గర ఉన్న నల్ల చెరువులో లభించిందని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమి త్తం రాజమండ్రి గవర్నమెంట్ హాస్పి టల్ కి తరలించడం జరిగినదని, ఆమె పార్థివ దేహానికి పోస్టుమార్టం పూర్తయి ,ఆమె మృతదేహాన్ని ఆమె స్వగ్రామమైన ఇందుకూరి పేట గ్రామానికి తరలించడం జరిగిందని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేం ద్రం వైద్యాధికారిణి డాక్టర్ వి.భవానీ తెలియజేశారు.కారం సత్యవతి ఆత్మకు శాంతి చేకూరాలని సీతాన గరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మృతదేహానికి అంతిమ వీడ్కోలు పలికారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
✦ సువర్ణావకాశం ✦
₹99/- లకే మీ ప్రకటన!
స్థానిక వ్యాపారాన్ని పదిమందికి పరిచయం చేయండి! అత్యంత తక్కువ ధరకే క్లాసిఫైడ్స్.
ఇల్లు అమ్మకాలు / అద్దెలు | వాహనాల అమ్మకం | ట్యూషన్ & & విద్య | ఉద్యోగ అవకాశాలు | సర్వీసు& రిపేర్లు | ఇతర ప్రకటనలు
ఎందుకు విశ్వం వాయిస్?
అత్యంత తక్కువ ధర (₹99 మాత్రమే)
కాకినాడ పరిధిలో విస్తృత ప్రచారం
సోషల్ మీడియాలోనూ ఉచిత ప్రమోషన్
ఇప్పుడే సంప్రదించండి: 9246033999, 7579339999 9246033999 కాకినాడ కార్యాలయం



ఆమెది పాలలాంటి శరీరం..

నటుడి కామెంట్స్..

ఏడాది తర్వాత కౌంటరిచ్చిన టాలీవుడ్ హీరోయిన్..

బాలీవుడ్ సీనియర్ నటుడు అను కపూర్ తన శరీరాకృతిపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఘాటుగా స్పందించారు. ఇలాంటి నెగిటివ్ విషయాలను తాను పట్టించుకోనని, వాటిని వదిపోని తన పనిపైనే దృష్టి సారిస్తానని ఆమె స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు చేసిన ఏడాది తర్వాత ఆమె ఈ వివాదంపై మౌనం వీడారు. ప్రస్తుతం తమన్నా చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. సినిమా పరిశ్రమలో నటీనటుల శరీరాకృతి లేదా వారి గ్లామర్ గురించి కొందరు బాధ్యతారహితంగా వ్యాఖ్యలు చేయడం ఇటీవల కాలంలో తరచూ చూస్తున్నాం. ముఖ్యంగా సీనియర్ నటులు లేదా సహనటులు కొందరు పబ్లిక్‌గా చేసే కామెంట్లు కొన్నిసార్లు తీవ్ర వివాదాలకు దారితీస్తుంటాయి. తాజాగా బాలీవుడ్ సీనియర్ నటుడు అను కపూర్ గతంలో తన శరీరంపై చేసిన వివాదాస్పద హీరోయిన్ 'మిల్కీ బ్యూటీ' తమన్నా భాటియాపట్టకేలకు స్పందించారు. కొన్ని రోజుల క్రితం అను కపూర్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తమన్నా అందం , శరీరాకృతిని ఉద్దేశించి కొన్ని అసంబద్ధమైన, చులకన చేసే రీతిలో ఆమెది పాలలాంటి శరీరం అంటూ వ్యాఖ్యలు చేశారు. అప్పట్లో ఆ కామెంట్లు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు మౌనంగా ఉన్న తమన్నా, తాజాగా ఒక మీడియా సమావేశంలో ఈ వివాదంపై తనదైన శైలిలో కౌంటరిచ్చారు. మహిళల శరీరంపై ఇతరులు పబ్లిక్‌గా కామెంట్లు చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. తోటి నటుల నుంచి ఇలాంటి కామెంట్స్ రావడం తనను తీవ్రంగా నిరాశపరిచిందని, ఇతరుల ప్రైవసీని , గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని ఆమె హితవు పలికారు. అలాగే ఇలాంటి నెగిటివ్ కామెంట్స్ ను తాను ఏమాత్రం పట్టించుకోనని అన్నారు. ఇలాంటి వాటిని వదిపోని తన పనిపైనే దృష్టిపెడతానని స్పష్టం చేశారు. మనం ఏది పట్టించుకోవాలి.. ఏది వదిలేయాలి అనే విషయంపై క్లారిటీ ఉండాలి. ఒక మహిళగా మనం ఇలాంటి వాటికి ప్రాధాన్యత ఇస్తూ పోతే జీవితంలో ముందుకు సాగలేం. నేను నా పని మీదనే దృష్టి పెడతా. ఏం చేయాలనుకుంటున్నానో దానిపైనే ఫోకస్ చేస్తా అని అన్నారు. అసలు విషయానికి వస్తే.. 2025లో స్త్రీ 2 చిత్రంలో ఆజ్ కీ రాత్ అనే స్పెషల్ పాటలో తమన్నా కనిపించింది. ఈ పాట గురించి అన్నూ కపూర్ మాట్లాడుతూ ఆమె పాలలాంటి ముఖం, శరీరం, పిల్లలు హాయిగా నిద్రపోవడానికి సాయపడతాయని అని అన్నారు. అయితే ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయి.



యూట్యూబ్‌ను ఊపేస్తోన్న

జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్- సత్యశ్రీల కొత్త పాట



జబర్దస్త్ షోలో ఆకట్టుకుని బిగ్ బాస్ రియాలిటీ షోతో మరింత పాపులర్ అయిన ఇమ్మాన్యుయేల్ ఇప్పుడు హీరోగా అదృష్టం పరీక్షించుకుంటున్నాడు. ఆయన కథానాయకుడిగా నటిస్తోన్న మొదటి సినిమా డెస్టినీ. బిగ్ బాస్ బ్యూటీ సత్యశ్రీ ఇందులో హీరోయిన్ గా చేస్తోంది. తాజాగా ఈ మూవీ నుంచి ఒక మెలోడీ సాంగ్ ను రిలీజ్ చేశారు మేకర్స్. జబర్దస్త్ కామెడీ షోతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు ఇమ్మాన్యుయేల్. తనదైన కామెడీ, పంచ్ డైలాగ్స్‌తో స్టార్ కమెడియన్ గా మారిపోయాడు. గతేడాది బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లోనూ కంటెస్టెంట్ గా పార్టిసిపేట్ చేశాడు ఇమ్మా. విజేతగా నిలవకపోయినా తన దైన ఆట తీరు, మాట తీరుతో అందరి మనసులు గెల్చుకున్నాడు. ఇప్పటికే బుల్లితెరపై స్టార్ నటుడిగా గుర్తింపు పొందిన ఇమ్మా ఇప్పుడు సిల్వర్ స్క్రీన్ పై తన అదృష్టం పరీక్షించుకుంటున్నాడు. ప్రజెంట్ ట్రెండ్ అయిన ఓ క్రైమ్ థ్రిల్లర్ సినిమాతో హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నాడు. గతంలో ఓ పిట్టకథ, 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో' వంటి హిట్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు చెందు ముద్దు ఇప్పుడు ఇమ్మాన్యుయేల్ ను హీరోగా పరిచయం చేస్తున్నాడు. వీరి కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న సినిమా పేరు డెస్టినీ. బిగ్ బాస్ బ్యూటీ సత్యశ్రీ ఇందులో హీరోయిన్ గా చేస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా డెస్టినీ సినిమా నుంచి ఒక బ్యూటిఫుల్ మెలోడీ సాంగ్ ను రిలీజ్ చేశారు మేకర్స్, 'ఇద్దరి గుండెలపైనా' అంటూ లిరిక్స్ తో సాగే ఈ పాట ప్రస్తుతం యూట్యూబ్ లో బాగా ట్రెండ్ అవుతోంది. ముఖ్యంగా ఇమ్మాన్యుయేల్, సత్యశ్రీల మధ్య వచ్చే రొమాంటిక్ సీన్స్ ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం యూట్యూబ్‌లో భారీ వ్యూస్ రాబడుతోన్న ఈ పాటకు శ్రీరామ్ తపస్వి సాహిత్యం అందించారు. మారుతీ రాజా కంపోజ్ చేసిన ఈ సాంగ్ ను సాయి చరణ్ భాస్కరుణి, అభిజ్ఞ తణికెళ్ల లయబద్ధంగా ఆలపించారు. ఇక చంద్రకిరణ్ మాస్టర్ రూపొందించిన సింపుల్ స్టెప్పులు ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చాయి. ఇక 'డెస్టినీ' సినిమా విషయానికి వస్తే.. కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో కుర్ర ప్రొడక్షన్స్ పతాకంపై దినేష్ కుర్ర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సీనియర్ నటి ఆమని, రవి ప్రకాష్, కిరీటి, శివ కోట్ల తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి మారుతి రాజా సంగీతం అందిస్తుండగా, పంకజ్ తొట్టాడ కెమెరామెన్‌గా వర్క్ చేస్తున్నారు. డి. వెంకట ప్రభు ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా నుంచి మరిన్నిఅప్డేట్స్ రానున్నాయి.



వరుసగా బెంచ్‌కే ఫిక్స్..

అంత నమ్మకం లేదా గంభీర్ జీ..!




భారత జట్టులో ప్రతిభకు కొదవ లేదు. అయితే కొంతమంది ఆటగాళ్లకు మాత్రం వరుసగా అవకాశాలు దక్కడం లేదు. అలాంటి జాబితాలో ఇప్పుడు కుల్దీప్ యాదవ్ పేరు వినిపిస్తోంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో నాలుగు మ్యాచ్‌లు ముగిసినా అతడికి ఒక్క మ్యాచ్‌లోనూ అవకాశం రాలేదు. దీంతో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నిర్ణయంపై అభిమానుల్లో చర్చ మొదలైంది. టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జట్టు ఎంపికలో పలు మార్పులు కనిపిస్తున్నాయి. యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వడంతో పాటు జట్టు అవసరాలకు తగ్గట్టుగా ప్లేయింగ్ ఎలెవన్‌ను మార్చుకున్నారు. అయితే ఇదే సమయంలో అనుభవం ఉన్న కొంతమంది ఆటగాళ్లు మాత్రం బెంచ్‌కే పరిమితమవుతున్నారు. అందులో ఇప్పుడు కుల్దీప్ యాదవ్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఇప్పటికే నాలుగు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. భారత్ సిరీస్‌ను సొంతం చేసుకున్నా.. ఈ నాలుగు మ్యాచ్‌ల్లోనూ కుల్దీప్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కలేదు. మధ్య ఓవర్లలో వికెట్లు తీయగల సామర్థ్యం ఉన్న స్పిన్నర్‌గా కుల్దీప్‌కు మంచి గుర్తింపు ఉంది. బ్యాటర్లు దూకుడుగా ఆడే సమయంలో అతడి మణికట్టు స్పిన్‌తో వికెట్లు సాధించే సత్తా ఉంది. అయినా న్యూజిలాండ్‌తో సిరీస్‌లో అతడిని ఒక్కసారి కూడా బరిలోకి దించలేదు. ఇది కేవలం ఈ సిరీస్‌కే పరిమితం కాలేదు. గతంలోనూ కొన్ని సందర్భాల్లో కుల్దీప్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కకపోవడంపై చర్చ జరిగింది. ముఖ్యంగా జట్టులో బ్యాటింగ్ లోతును పెంచాలనే ఉద్దేశంతో అదనపు బ్యాటర్ లేదా ఆల్‌రౌండర్‌ను ఎంపిక చేసే సందర్భాల్లో స్పిన్నర్‌కు చోటు తగ్గుతుందనే అభిప్రాయాలు ఉన్నాయి.

వెస్టిండీస్ సిరీస్‌లో అదరగొట్టిన కుల్దీప్..

ఇటీవల వెస్టిండీస్‌తో జరిగిన టీ20, వన్డే సిరీస్‌లలో కుల్దీప్ యాదవ్ ప్రభావవంతమైన ప్రదర్శన చేశాడు. తన కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి పెంచాడు. అంతకుముందు ఇంగ్లండ్‌లో కౌంటీ క్రికెట్ ఆడిన సమయంలోనూ యార్క్‌షైర్ తరఫున కుల్దీప్ మంచి ప్రదర్శన చేసినట్లు రిపోర్టులు వచ్చాయి. దీంతో న్యూజిలాండ్ సిరీస్‌లో అతడికి అవకాశం వస్తుందని అభిమానులు భావించారు. కానీ నాలుగు మ్యాచ్‌లు ముగిసినా ఆ అవకాశం రాలేదు. అయితే జట్టు ఎంపికలో పిచ్ పరిస్థితులు, ప్రత్యర్థి బ్యాటింగ్ కూర్పు, బ్యాటింగ్ లోతు వంటి అంశాలను టీమ్ మేనేజ్‌మెంట్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. కాబట్టి కుల్దీప్‌ను పక్కన పెట్టడం వెనుక కారణం గంభీర్ వ్యక్తిగత నిర్ణయమని చెప్పడానికి ఆధారాలు లేవు. అయినా "ఇంత మంచి స్పిన్నర్‌కు వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లోనూ అవకాశం ఎందుకు ఇవ్వలేదు?" అనే ప్రశ్న మాత్రం అభిమానుల్లో కొనసాగుతోంది. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో చివరి మ్యాచ్‌లోనైనా కుల్దీప్‌కు అవకాశం దక్కుతుందా? లేక మరోసారి బెంచ్‌పైనే కూర్చోవాల్సి వస్తుందా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

చరిత్ర సృష్టించిన మనీషా భన్వాలా..

వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో గోల్డ్ మెడల్ గెలిచిన తొలి మహిళగా రికార్డ్..



భారత రెజ్లింగ్ చరిత్రలో 14 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. 2010లో దిగ్గజ రెజ్లర్ సుశీల్ కుమార్ తర్వాత.. ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో దేశానికి స్వర్ణం అందించిన రెండో రెజ్లర్‌గా, తొలి మహిళగా మనీషా భన్వాలా సరికొత్త చరిత్ర లిఖించింది. మహిళల 59 కేజీల విభాగంలో జరిగిన తుది పోరులో అసాధ్యమను కున్న స్థితి నుంచి పుంజుకుని అమెరికా క్రీడాకారిణి అబిగైల్ నెట్టెను చిత్తు చేసిన తీరు ప్రతీ భారతీయుడూ గర్వపడేలా చేసింది. భారత మహిళా రెజ్లింగ్ చరిత్రలో సరికొత్త అధ్యాయం నమోదైంది. ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ రెజ్లర్ మనీషా భన్వాలా చారిత్రక స్వర్ణ పతకంతో మెరిసింది. ఈ ఘనత సాధించిన మొట్టమొదటి భారతీయ మహిళా రెజ్లర్‌గా ఆమె సరికొత్త రికార్డు సృష్టించింది. గతంలో 2010లో దిగ్గజ రెజ్లర్ సుశీల్ కుమార్ తర్వాత ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం సాధించిన రెండో భారతీయ రెజ్లర్‌గా మనీషా నిలిచింది. మహిళల 59 కేజీల విభాగంలో జరిగిన తుది పోరు అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. అమెరికాకు చెందిన పాన్ అమెరికన్ ఛాంపియన్ అబిగైల్ నెట్టెతో జరిగిన ఈ ఫైనల్ బౌట్‌లో మనీషా తన అసమాన పోరాట పటిమను చాటింది. ప్రారంభంలో ప్రత్యర్థి దూకుడు ప్రదర్శించడంతో మనీషా ఏకంగా 0-6తో తీవ్రంగా వెనుకబడింది. నెట్టె వేసిన పట్టుతో మనీషా వరుస పాయింట్లు కోల్పోయింది. రెజ్లింగ్ నిపుణులు సైతం మ్యాచ్ చేయిదాటిపోయిందనుకున్న వేళ.. మనీషా ఉక్కు సంకల్పంతో బరిలోకి దిగింది.

సెకండ్ పీరియడ్‌లో మెరుపు దాడి

రెండో పీరియడ్ ప్రారంభం కాగానే మనీషా సరికొత్త వ్యూహంతో విరుచుకుపడింది. ప్రత్యర్థి వేసిన లెగ్ ఎటాక్‌ను సమర్థవంతంగా తిప్పికొడుతూ వెనుక నుంచి దాడి చేసి టేక్‌డౌన్ సాధించింది. ఆ తర్వాత పాయింట్ల వేటలో దూకుడు పెంచుతూ గట్ రెంచ్ ద్వారా స్కోరును 6-6 వద్ద సమం చేసింది. మ్యాచ్ ముగిసే సమయానికి మరో రెండు పాయింట్లు సాధించి 8-6తో తిరుగులేని ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

చివరి క్షణాల్లో ఉక్కు రక్షణ.. స్వర్ణంతో ముగింపు

మ్యాచ్‌లో కేవలం 27 సెకన్లు మిగిలి ఉన్న తరుణంలో అలసిపోయిన ప్రత్యర్థి నెట్టె నుంచి ఎదురైన దాడులను మనీషా తిరుగులేని డిఫెన్స్‌తో అడ్డుకుంది. రిఫరీ చివరి విజిల్ మోగించేవరకు ఒక్క పాయింట్ కూడా ప్రత్యర్థికి దక్కకుండా కాపాడుకుని 8-6 తేడాతో చారిత్రక విజయాన్ని సొంతం చేసుకుంది. విజయానంతరం మనీషా ఆనంద భాష్పాలతో రెజ్లింగ్ మ్యాట్‌ను ముద్దాడి తన సంతోషాన్ని వ్యక్తపరిచింది.

ఒకే టోర్నీలో ముగ్గురు ఫైనల్స్‌కు.. సరికొత్త రికార్డు

ఈ ఎడిషన్‌లో భారత మహిళా రెజ్లర్లు అసాధారణ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. ఒకే ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ముగ్గురు భారతీయ మహిళలు ఫైనల్స్‌కు చేరడం ఇదే తొలిసారి. గురువారం జరిగిన బౌట్లలో నీలం సిరోహా (50 కేజీలు), కాజల్ ధోచక్ (76 కేజీలు) రజత పతకాలు సాధించగా.. శుక్రవారం మనీషా స్వర్ణంతో మెరిసి భారత నిరీక్షణకు చారిత్రక ముగింపునిచ్చింది. మనీషా సాధించిన ఈ చిరస్మరణీయ విజయంపై దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు, ప్రముఖులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సిల్వర్ స్క్రీన్ సినిమా
క్రైమ్ వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్థ వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్థ వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com